నమస్తే
# మహాప్రభ
ప్రజల కోసం.., ప్రజలతో...మహాప్రభ
సోమవారం
20-04-2026 సంపుటి : 01 సంచిక : 29 పేజీలు : 08 వెల : ₹ 5/-
తెలుగు దినపత్రిక
Published From RANGAREDDY,TELANGANA.తెలంగాణ mahaaprabha.com NAMASTEY MAHAAPRABHA RNI NO : TGTEL/26/A0738 info@mahaaprabha.com

aruhi
aruhi group
MAHAA PRABHA NEWS
Delivering truth with integrity – the voice of the people."
Email : info@mahaaprabha.com
www.mahaaprabha.com - 9160600610




BESQATI
besqati.com
Contact : info@besqati.com



## థాంక్యూ మోడీజీ !

- శస్త్రచికిత్స చేయించుకుంటున్న పవన్ కల్యాణ్‌కు ప్రధాని మోదీ ఫోన్
- పవన్ ఆరోగ్య పరిస్థితిని అడిగి తెలుసుకున్న ప్రధాని
- ప్రధాని శ్రద్ధకు కృతజ్ఞతలు తెలియజేసిన జనసేనాని
- నిలకడగా కల్యాణ్ బాబు ఆరోగ్యం: చిరంజీవి ఎక్స్ పోస్ట్

**అమరావతి: ఏప్రిల్ 19 ( మహా ప్రభ)** ఏపీ డిప్యూటీ సీఎం, జనసేన అధినేత పవన్ కల్యాణ్‌కు ప్రధానమంత్రి నరేంద్ర మోదీ ఫోన్ చేశారు. పవన్ ఆరోగ్యం కారణం గా శస్త్రచికిత్స చేయించుకున్న పవన్ కల్యాణ్ తో ప్రధాని మాట్లాడి ఆయన ఆరోగ్యం అడిగి తెలుసుకున్నారు. ఈ సంభాషణ అనంతరం ప్రధాని మోదీ 'ఎక్స్' వేదికగా స్పందిస్తూ, పవన్ త్వరగా కోలుకోవాలని ఆకాంక్షించారు. "పవన్ కల్యాణ్ తో మాట్లాడాను. ఆయన చాలా ధైర్యవంతుడు. ఆయన సంపూర్ణ ఆరోగ్యంతో త్వరగా కోలుకోవాలని ప్రార్థిస్తున్నాను" అని ప్రధాని పేర్కొన్నారు. దీనిపై స్పందించిన పవన్ ప్రధాని చూపిన ఆప్యాయతకు మనస్ఫూర్తిగా కృతజ్ఞతలు తెలిపారు.

-మిగతా 3 లో

## మహిళలకు..
# ఉచిత వైద్యం

### బీజేపీ గెలిస్తే రూ. 5 లక్షలు భరిస్తాం

- మహిళలకు టీఎంసీ వెన్నుపోటు
- రాష్ట్రపతి వస్తే అవమానించారు
- బెంగాల్ రాణిని ఓడించాలి
- బెంగాల్ ఎన్నికల సభలో ప్రధాని మోదీ




**కోల్‌కతా, ఏప్రిల్ 19 ( మహా ప్రభ)** పశ్చిమ బెంగాల్‌లోని మహిళలకు మమతా బెనర్జీ ప్రభుత్వం వెన్నుపోటు పొడిచిందని ప్రధాని మోదీ విమర్శలు సంధించారు. మమత పాలనలో మహిళలపై నిత్యం అత్యాచారాలు, దాడులు జరుగుతున్నాయని పేర్కొన్నారు. బెంగాల్ ఎన్నికల ప్రచారంలో భాగంగా బిష్ణుపూర్ లో ఆదివారం జరిగిన బహిరంగ సభలో ఆయన మాట్లాడారు. ఈ సందర్భంగా మహిళా ఓటర్ల ప్రాధాన్యతను వివరిస్తూ పలు హామీలు గుప్పించారు.

-మిగతా 3 లో




## రెచ్చిపోయిన ఉత్తర కొరియా..

- గజగజ వణుకుతున్న పొరుగు దేశాలు!
- సముద్రంపైకి బాలిస్టిక్ క్షిపణుల వర్షం
- అమెరికా, జపాన్ హెచ్చరికలను తుంగలో తొక్కిన నార్త్ కొరియా

**సియోల్ ఏప్రిల్ 19 ( మహా ప్రభ)** కొరియా ద్వీపకల్పంలో యుద్ధ మేఘాలు కమ్ముకుంటున్నాయి. అంతర్జాతీయ హెచ్చరికలను బేఖాతరు చేస్తూ ఉత్తర కొరియా ఆదివారం ఉదయం వరుస బాలిస్టిక్ క్షిపణులను ప్రయోగించి మరోసారి అలజడి సృష్టించింది. ఈ ఏడాది ఆ దేశం జరుపుతున్న అతిపెద్ద పరీక్షల్లో ఇది ఒకటిగా భావిస్తున్నారు. తూర్పు తీర ప్రాంతం నుంచి ఈ క్షిపణులను ప్రయోగించినట్లు దక్షిణ కొరియా జాయింట్ చీఫ్ ఆఫ్ స్టాఫ్ ధృవీకరించింది. ఈ ప్రయోగాల్లో ఉత్తర కొరియా సరికొత్త క్షిపణిని పరీక్షించినట్లు సమాచారం. ఇది సుమారు 600 కిలోమీటర్ల దూరం

-మిగతా 3 లో



## నా ప్రతినిధులు పాకిస్థాన్‌కు వెళ్తున్నారు..

- ఈసారి బెట్టు చేస్తే వినాశనమే..!

**న్యూఢిల్లీ, ఏప్రిల్ 19 ( మహా ప్రభ)** ఇరాన్, అమెరికా మధ్య రెండో దఫా చర్చలపై ఉత్కంఠ కొనసాగుతోంది. తొలి దశ సమావేశం విఫలమవ్వడంతో పాటు హార్మూజ్ జలసంధి ని ఇరాన్ మూసి వేసిన నేపథ్యంలో అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ కీలక ప్రకటన చేశారు. ఇరాన్‌తో రెండోసారి చర్చలు జరిపేందుకు తాము సిద్ధమేనని పేర్కొన్న ట్రంప్ శాంతి చర్చల కోసం తన ప్రతినిధుల బృందం పాకిస్థాన్‌కు వెళ్తోందని వెల్లడించారు.

-మిగతా 3 లో

## పెద్దన్నకు..
# హెచ్చరిక!

### దాడి చేస్తే చూస్తూ ఊరుకోం

- పూర్తి బలంతో విరుచుకుపడతామన్న ఇరాన్
- శత్రువుల జీవితంలో పెద్ద తప్పు అవుతుందన్న ఇరాన్
- వ్యూహాత్మక ప్రాంతాల్లో క్షిపణులు మోహరించినట్లు వెల్లడి
- పశ్చిమాసియాలో పెరుగుతున్న యుద్ధ మేఘాలు

**న్యూఢిల్లీ, ఏప్రిల్ 19 ( మహా ప్రభ)** పశ్చిమాసియాలో మరోసారి యుద్ధ వాతావరణం నెలకొంది. తమపై దాడికి ప్రయత్నిస్తే భారీ మూల్యం చెల్లించాల్సి ఉంటుందని అమెరికాను ఇరాన్ తీవ్రంగా హెచ్చరించింది. ఇరు దేశాల మధ్య నెలకొన్న ఉద్రిక్త పరిస్థితుల నేపథ్యంలో అమెరికా చేసే ఏ చిన్న ప్రయత్నమైనా చూస్తూ ఊరుకోబోమని, పూర్తి బలంతో విరుచుకుపడతామని ఇరాన్ సైనిక ఉన్నతాధికారులు స్పష్టం చేశారు. ముందుగా ఎవరిపైనా దాడి చేయబోమని, కానీ తమ




సార్వభౌమత్వానికి భంగం కలిగిస్తే మాత్రం ప్రతిస్పందన ఊహకు అందదని తేల్చిచెప్పారు. ఇప్పటికే కీలక

-మిగతా 3 లో

## మండుటెండల్లో... వానలు


- ఆదిలాబాద్‌లో 43.8 డిగ్రీల ఉష్ణోగ్రత
- రాష్ట్రంలో 90కిపైగా ప్రాంతాల్లో పడిన వర్షం
- వచ్చే మూడ్రోజులు పలుజిల్లాలకు వర్షసూచన
- హైదరాబాద్‌లో ఈదురుగాలులు, వడగండ్ల వాన



**హైదరాబాద్ ఏప్రిల్ 19 ( మహా ప్రభ)** ఓవైపు భానుడు భగభగ మండిపోతున్నాడు.. మరోపక్క రాష్ట్రంలో పలుప్రాంతాల్లో వర్షాలు పడుతున్నాయి. దీంతో రాష్ట్రంలో ఒకేసారి భిన్నమైన వాతావరణ పరిస్థితులు నెలకొన్నట్టు అయింది. వాతావరణ శాఖ సమాచారం మేరకు ఆదివారం ఆదిలాబాద్ జిల్లాలో అత్యధికంగా 43.8 డిగ్రీల గరిష్ట ఉష్ణోగ్రత రికార్డయింది.

-మిగతా 3 లో

## నేషనల్ హైవేలపై పార్కింగ్ నిషేధం



3

## పశ్చిమబెంగాల్‌లో 7 లక్షల కొత్త ఓట్లు

- జాబితాలో జత చేసిన ఈసీ..
- మరో నాలుగు రోజుల్లో పోలింగ్ ఉండగా
- యాడింగ్‌పై అనుమానాలు



3



## రోడ్డు భద్రత అందరి బాధ్యత

- రోడ్డు ప్రమాదాల నివారణకు స్వీయ నియంత్రణ తప్పనిసరి
- నిర్లక్ష్యం, బాధ్యతారాహిత్యం వల్లే పెరుగుతున్న ప్రమాదాలు
- రోడ్డు భద్రతా నియమాలు పాటిస్తూ క్షేమంగా గమ్యస్థానానికి చేరుకోండి
- మితమైన వేగం వద్దు సురక్షిత ప్రయాణం ముద్దు
- అతివేగంతో కుటుంబాలను అగాధంలోకి తోయవద్దు :
- మంత్రి పొంగులేటి శ్రీనివాస రెడ్డి, మంత్రి ధనసరి అనసూయ సీతక్క

**హైదరాబాద్, ఏప్రిల్ 19 ( మహా ప్రభ)** నిర్లక్ష్యం, బాధ్యతారాహిత్యం కారణంగా రోడ్డు ప్రమాదాలు చోటుచేసుకుని ఎంతోమంది నిండు ప్రాణాలను కోల్పోతున్నారని రాష్ట్ర రెవెన్యూ, హౌసింగ్, సమాచార, పౌర సంబంధాల శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాస రెడ్డి ఆవేదన వ్యక్తం చేశారు. ఆదివారం ములుగు జిల్లాలోని ఏటూరు నాగారం శివారులోని ఎం ఆర్ పంక్షన్ హాల్ లో రాష్ట్ర ప్రభుత్వం అత్యంత ప్రతిష్టాత్మకముగా అమలు చేస్తున్న 30 రోజుల ప్రజా పాలన విజయోత్సవాలలో

-మిగతా 3 లో



## ఫేక్‌కంటెంట్ తొలగించండి

- రాజకీయ పార్టీలకు ఈసీ సూచన
- 11 వేలకి పైగా ఫేక్ కంటెంట్‌ల గుర్తింపు.. తొలగింపు
- సీ-విజిల్ లో వచ్చిన 3,10,393 ఫిర్యాదులకు పరిష్కారం
- ఏవైనా అభ్యంతరాలు ఉంటే.. 100 నిమిషాల్లో లోపాలను సరిదిద్దాలి
- ఉల్లంఘనలు ఒప్పుకోబోమని పార్టీలకు హెచ్చరిక : ఈసీ

**న్యూఢిల్లీ :ఏప్రిల్ 19 ( మహా ప్రభ)** సాధారణంగా కేరళ, బెంగాల్, అస్సాం, పుదుచ్చేరిలలో ఎన్నికల కోడ్ అమల్లో ఉన్న వేళ కేంద్ర ఎన్నికల సంఘం (ఈసీ) కీలక ప్రకటన చేసింది. గత ఏప్రిల్ నుంచే ఈ రంగంలో సోషల్ మీడియా ప్లాట్‌ఫామ్‌ల నుంచి పది వేలకి పైగా రాజకీయ పార్టీల ఫిర్యాదులను పరిష్కరిస్తోందని తాజాగా పేర్కొంది. అదే సమయంలో ప్రచారంలో భాగంగా రాష్ట్ర, జిల్లా ఎన్నికల అధికారుల పర్యవేక్షణలో కూడా ఎప్పటికప్పుడు సమీక్షిస్తూ ఫేక్ కంటెంట్ విషయంలో కఠినంగా వ్యవహరిస్తున్నట్లుగా పేర్కొంది. సోషల్ మీడియాలో వస్తున్న తప్పుడు సమాచారాన్ని నియంత్రించేందుకు ఇప్పటికే పలు సూచనలు చేశామని పేర్కొంది. వీటిని ఎవరైనా ఉల్లంఘిస్తే కఠిన చర్యలు తీసుకోవడానికి కూడా వెనుకాడమని కమిషన్ తెలిపింది. ఇప్పటికే పలు పార్టీలు సోషల్ మీడియాలో పోస్టులు చేస్తున్న క్రమంలో వీటిపై ఫిర్యాదులు వచ్చిన వెంటనే వాటిని పరిశీలించి పది నిమిషాల్లో వాటిని తొలగించాలని ఆదేశించింది. దీనికి సంబంధించి రాజకీయ పార్టీలకు ఈసీ మార్గదర్శకాలను విడుదల చేసింది.

-మిగతా 3 లో

## డ్రగ్స్ కట్టడికి
# ముమ్మర చర్యలు

### విద్యార్థులతో ప్రమాణం చేయిద్దాం

- విద్యా సంస్థలపై ఫోకస్ పెట్టాలి
- సీఎం రేవంత్ భేటీలో గవర్నర్ సూచన
- తగిన చర్యలు తీసుకుంటామన్న ముఖ్యమంత్రి



**హైదరాబాద్, ఏప్రిల్ 19 ( మహా ప్రభ)** లోక్ భవన్‌లో రాష్ట్ర గవర్నర్ శివ ప్రసాద్ శుక్లాతో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి మర్యాదపూర్వక భేటీ అయ్యారు. ఈ సందర్భంగా విద్యాశాఖ శ్రీధర్ బాబు, ఎంపీ సీపీ సురేందర్ రెడ్డి ఉన్నారు. కాగా, విద్యా రంగానికి సంబంధించిన అనేక అంశాలపై వీరిద్దరూ చర్చించినట్లు తెలిసింది. ముఖ్యంగా యువత డ్రగ్స్ బారిన పడకుండా ఉండేందుకు అన్ని అవగాహన కార్యక్రమాలు రూపొందించాలని దీనికి సంబంధించి విద్యాలయాల్లో ప్రమాణం చేయించాలని ఆయన సూచించారు. డ్రగ్స్ రహిత రాష్ట్రంగా తీర్చిదిద్దేందుకు అవసరమైన అన్ని చర్యలు తీసుకుంటామని గవర్నర్‌కు ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి

-మిగతా 3 లో

# ఓపెన్‌ఏఐ సీటీవో రాజీనామా..

## భారత్‌కు రావాలని యోచన




**న్యూఢిల్లీ ఏప్రిల్ 19 ( మహా ప్రభ)**
ఓపెన్‌ఏఐలో బీ2బీ అప్లికేషన్స్‌కు చీఫ్ టెక్నాలజీ ఆఫీసర్(సీటీవో)గా పనిచేస్తున్న భారత సంతతి టెక్ లీడర్ శ్రీనివాసన్ నారాయణన్ తన ఉద్యోగానికి రాజీనామా చేస్తున్నట్లు ఆదివారం ప్రకటించారు. 2023 ఏప్రిల్‌లో ఓపెన్‌ఏఐలో ఇంజినీరింగ్ వైస్ ప్రెసిడెంట్‌గా నారాయణన్ చేరారు. తదనంతరం అదనపు కీలక బాధ్యతలు నిర్వహించారు. తన రాజీనామాను నారాయణన్ ధ్రువీకరించారు. మూడు అద్భుతమైన సంవత్సరాల తర్వాత తాను వచ్చే వారం చివరిలో ఓపెన్‌ఏఐ నుండి నిష్క్రమిస్తున్నానని ఆయన పేర్కొన్నారు.ఈ నెల ప్రారంభంలోనే తాను కంపెనీ నాయకత్వానికి ఈ విషయాన్ని తెలియచేశానని తెలిపారు. భవిష్యత్తు కెరీర్‌పై నిర్ణయం తీసుకునే ముందు తాను భారత్‌లోని తన కుటుంబంతో(ప్రధానంగా తన వృద్ధ తల్లిదండ్రులతో) కొంతకాలం గడిపి విరా మం తీసుకుంటానన్నారు. నారాయణన్ ప్రొఫైల్ ప్రకారం గతంలో ఆయన ఐఈబీఎం, మెటా(ఫేస్‌బుక్) వం టి ప్రధాన టెక్ కంపెనీలతోపాటు స్టార్టప్‌లలో కూడా పనిచేశారు.

# చార్ ధామ్ యాత్ర ప్రారంభం

## -గంగోత్రి ఆలయం వద్ద భక్తుల రద్దీ



**డెహ్రాడూన్ ఏప్రిల్ 19 ( మహా ప్రభ)**
చార్ ధామ్ యాత్ర ఉత్తరాఖండ్‌లో ఆదివారం ప్రారంభమైంది. ఆరు నెలల శీతాకాల విరామం తర్వాత అక్షయ తృతీయ నాడు గంగోత్రి, యయునోత్రి పుణ్యక్షేత్రాల ద్వారాలు తెరచుకున్నాయి. వందలాది భక్తుల నడుమ, వేద మంత్రాల పఠనంతో గంగోత్రి ఆలయ ద్వారం మధ్యాహ్నం 12.15 గంటలకు, యమునోత్రి ఆలయ ద్వారం 12.35 గంటలకు తెరుచుకున్నాయి. గంగోత్రిలో జరిగిన పూజకు ముఖ్యమంత్రి పుష్కర్ సింగ్ ధామి విచ్చేశారు. క్లీన్ అండ్ గ్రీన్ యాత్రకు భక్తులు సహకరించాలని ఆయన కోరారు. కాగా, తొలిసారిగా బద్రినాథ్, కేదార్‌నాథ్ గంగోత్రి పుణ్యక్షేత్రాలకు హిందూయేతరుల ప్రవేశంపై ఆంక్షలు నిషేధించారు.సనాతనులు కానివారు పంచగవ్య (గోమూత్రం, పేడ, పాలు, పెరుగు, నెయ్యి మిశ్రమం)ను సేవించాలని గంగోత్రి ఆలయ కమిటీ తప్పనిసరి నిబంధన విధించింది. కేదార్‌నాథ్, బద్రీనాథ్ ఆలయాల్లో మాత్రం హిందూయేతరులు సనాతన ధర్మంపై విశ్వాసాన్ని ధ్రువీకరిస్తూ అఫిడవిట్ సమర్పించాలి. కాగా, కేదార్‌నాథ్, బద్రినాథ్ ఆలయాలు భక్తుల కోసం ఏ నెల 22, 23 తేదీల నుంచి తెరచి ఉంచుతారు. ఈ ఏడాది చార్ ధామ్ యాత్ర కోసం 19 లక్షల మంది భక్తులు తమ పేర్లను నమోదు చేసుకున్నారు.

# అనుమతిచ్చాక కాల్పులెందుకు?


## వెలుగులోకి భారత నౌకా సిబ్బంది ఆడియో



**టెహ్రాన్ ఏప్రిల్ 19 ( మహా ప్రభ)**
హెుర్ముజ్ జలసంధిని దాటడానికి ప్రయత్నించిన రెండు భారత నౌకలపై శనివారం ఇరాన్ గన్‌బోట్లు కాల్పులు జరిపిన ఘటనలో కొన్ని విషయాలు వెలుగులోకి వచ్చాయి. వాస్తవానికి ఇరు దేశాల మధ్య కమ్యూనికేషన్ లోపం కారణంగా ఇది జరిగి ఉండవచ్చునని భావిస్తున్నారు. చమురును తీసుకుని వస్తున్న భారత్‌కు చెందిన సన్మార్ హెరాల్డ్, జాగ్ అర్నవ్ నౌకలు హెుర్ముజ్ జలసంధిని దాటుతుండగా, వాటిపై ఇరాన్ గన్‌బోట్ల నుంచి కాల్పులు జరిగాయి. ఈ సందర్భంగా ఇరాన్ నేవీ అధికారులతో సన్మార్ హెరాల్డ్ నౌకలోని అధికారులు అనుమతించిన ఆడియోను సముద్ర రవాణా నిఘా సంస్థ ట్రాంకర్ ట్రాకర్స్ బయటపెట్టింది.

# బరువు తగ్గేందుకు ఆరాటం..

## కండరాలకు ప్రమాదం!



**న్యూఢిల్లీ,ఏప్రిల్ 19 ( మహా ప్రభ)**
డయాబెటిస్, బరువు తగ్గించటంలో అత్యంత జనాదరణ పొందిన మందులు వాడుతున్న రోగులు ఊహించిన దాని కంటే ఎక్కువగా కండరాల బలాన్ని కోల్పోతున్నట్టు తాజా అధ్యయనం ఒకటి పేర్కొన్నది. యూనివర్సిటీ ఆఫ్ నార్త్ కరోలినా స్కూల్ ఆఫ్ మెడిసిన్ పరిశోధకులు అధ్యయనం ప్రకారం, సిమాగ్లుటైడ్, టిర్జెపాటైడ్ అనేవి..ఊబకాయం, టైప్-2 డయాబెటిస్ రోగులు విస్తృతంగా వాడుతున్న మందులు.ఈ మందుల్ని నిరంతరం వాడుతున్న రోగులు బరువు తగ్గటంతోపాటు కండరాల బలాన్ని కూడా కోల్పోతున్నారని, ఇది ఊహించిన దానికంటే ఎక్కువగా ఉందని పరిశోధకులు గుర్తించారు. ఈ నేపథ్యంలో బరువు తగ్గేందుకు చికిత్స పొందుతున్న రోగుల్లో కండరాల ఆరోగ్యంపై వైద్యులు మరింత పర్యవేక్షణ, జాగ్రత్తలు తీసుకోవాలని పరిశోధకులు సూచించారు.

# రెండో విడత చర్చలకు సిద్ధం

**-వెల్లడించిన అమెరికా అధ్యక్షుడు డోనాల్డ్ ట్రంప్**
**--చర్చలకు ఇరాన్ తిరస్కరణ**
**-పాకిస్తాన్‌కు వెళ్లనున్న యూఎస్ ప్రతినిధులు**
**-అమెరికాకు ఇజ్రాయిల్ గొప్ప మిత్రదేశం : ట్రంప్**
**-చాలా దూరంలో తుది ఒప్పందం : ఇరాన్**
**-బాబ్ అల్ మాండెబ్ జలసంధిని మూసేస్తాం : హౌతీలు**



**న్యూయార్క్ / టెహ్రాన్ : ఏప్రిల్ 19 ( మహా ప్రభ)**
పాకిస్తాన్ రాజధాని ఇస్లామాబాద్‌లో రెండో విడత చర్చలకు సిద్ధమని అమెరికా అధ్యక్షుడు డోనాల్డ్ ట్రంప్ ప్రకటించారు. కాల్పుల విరమణ ఒప్పందాన్ని ఇరాన్ ఉల్లంఘించి ందని ఆరోపిస్తూ, తీవ్ర పరిణామాలు ఎదుర్కోవాల్సి వస్తుందని టెహ్రాన్‌ను హెచ్చరించారు. ఇరాన్‌పై అమెరికా-ఇజ్రాయిల్ యుద్ధాన్ని ముగించే లక్ష్యంతో జరిపే చర్చల కోసం అమెరికా ప్రతినిధులు సోమవారం ఇస్లామాబాద్‌కు వెళ్లనున్నారని ట్రంప్ ప్రకటించారు. ఆదివారం సోషల్ మీడియాలో పెట్టిన ఒక పోస్ట్‌లో.. ఇస్లామాబాద్‌లో ఇరాన్ ప్రతినిధులతో జరగనున్న రెండో విడత ముఖాముఖి చర్చలకు అమెరికా ఏ అధికారులను పంపుతుందో ట్రంప్ వివరంగా చెప్పలేదు. గత వారాంతంలో జరిగిన చర్చలలో అమెరికా ప్రతినిధి బృందానికి ఉపాధ్యక్షుడు జేడీ వాన్స్ నాయకత్వం వహించారు. కానీ ఆ చర్చలు ఎలాంటి ఒప్పందం లేకుండానే ముగిశాయి.బుధవారం ముగియనున్న రెండు వారాల కాల్పుల విరమణ ఒప్పందాన్ని, శనివారం హార్ముజ్ జలసంధిలో కాల్పులు జరపడం ద్వారా ఇరాన్ ఉల్లంఘించిందని ట్రంప్ ఆరోపించా రు. అమెరికా అందిస్తున్న ఒప్పందంలోని నిబంధనలను అంగీకరించకపోతే ఇరాన్‌లోని పౌర మౌలిక సదుపాయాలను ధ్వంసం చేస్తామని అమెరికా అధ్యక్షుడు హెచ్చరించారు. ''మేం చాలా సరసమైన, సహేతుకమైన ఒప్పందాన్ని అందిస్తున్నాం. వారు దానిని అంగీకరిస్తారని నేను ఆశిస్తున్నాను. ఎందుకంటే, వారు అంగీకరించకపో తే, యూఎస్..ఇరాన్‌లోని ప్రతి ఒక్క విద్యుత్ ప్లాంటును, ప్రతి ఒక్క వంతెననూ నాశనం చేయబోతోంది" అని ట్రంప్ తన ట్రూత్ సోషల్ ప్లాట్‌ఫామ్‌లో రాశారు.

**చర్చలకు ఇరాన్ నో**
అయితే తాజా చర్చల గురించి ట్రంప్ చేసిన వాదనపై టెహ్రాన్ నుంచి తక్షణ స్పందన ఏదీ రాలేదు. అనంతరం ఇరాన్ ఓడరేవులపై నౌకాదళ దిగ్బంధనం కొనసాగుతున్నంత కాలం, పాకిస్తాన్‌కు సంప్రదిం పుల ప్రతినిధి బృందాన్ని పంపేందుకు ఇరాన్ తిరస్కరించినట్టు ఇరాన్ న్యూస్ ఏజెన్సీ ఐఆర్ఎన్‌ఏ ట్వీట్ చేసింది.

**దిగ్బంధనం చట్టవిరుద్ధం**
అమెరికా నౌకాదళ దిగ్బంధనం కాల్పుల విరమణ ఒప్పందాన్ని ఉల్లంఘించడమే కాకుండా, అది ఒక ''చట్టవిరుద్ధమైన, నేరపూరితమైన" చర్య అని ఇరాన్ విదేశాంగ మంత్రిత్వ శాఖ పేర్కొంది. ''ఇరాన్ ఓడరేవులు, తీరప్రాంతంపై అమెరికా విధించిన 'దిగ్బంధనం' పాకిస్తాన్ మధ్యవర్తిత్వంతో కుదిరిన కాల్పుల విరమణ ఒప్పందాన్ని ఉల్లంఘిం చడమే కాకుండా, చట్టవిరుద్ధం, నేరపూరితం కూడా" అని విదేశాంగ మంత్రిత్వ శాఖ ప్రతినిధి ఇస్మాయిల్ బఘాయి ఎక్స్ పోస్ట్‌లో రాశారు. అంతేకాకుండా, ఇరాన్ ప్రజలపై ఉద్దేశపూర్వకంగా సామూహిక శిక్ష విధించడం యుద్ధ నేరం , మానవత్వానికి వ్యతిరేకమైన నేరం కిందకు వస్తుందని బఘాయి జోడించారు. హార్ముజ్ జలసంధిని తిరిగి తెరిచిన 24 గంటలలోపే మళ్లీ మూసివేసినట్టు ఇరాన్ ఇస్లామిక్ రివల్యూషనరీ గార్డ్ కార్ప్స్ (ఐఆర్జీసీ) నౌకాదళం శనివారం తెలిపింది. ఇరాన్ నౌకలు, ఓడరేవులపై అమెరికా తన నౌకా దిగ్బంధనాన్ని ఎత్తివేసే వరకు ఇది ఇలాగే కొనసాగుతుందని స్పష్టం చేసింది. పాకిస్తాన్ విదేశాంగ మంత్రి మొహమ్మద్ ఇషాక్ దార్, ఇరాన్ విదేశాంగ మంత్రి అబ్బాస్ అరఘ్చీ ఆదివారం ఫోన్‌లో మాట్లాడుకున్నారు. ప్రస్తుత సమస్యలను వీలైనంత త్వరగా పరిష్కరించడానికి, నిరంతర సంభాషణలు, పరస్పర సంప్రదింపులు అత్యవసరమని తాము చర్చించినట్టు పాకిస్తాన్ విదేశాంగ మంత్రిత్వ శాఖ తెలిపింది.

# వైఫల్యం మీదే.. దిగిపోండి

**-ప్రధాని నరేంద్ర మోదీ ప్రసంగంపై విపక్షాల ఆగ్రహం**
**-ఎన్నికల కోడ్ ఉల్లంఘించారని ఎలక్షన్ కమిషన్‌కు ఫిర్యాదు**



**న్యూఢిల్లీ ఏప్రిల్ 19 ( మహా ప్రభ)**
చట్ట సభల్లో మహిళలకు 33 శాతం రిజర్వేషన్లు కల్పించే రాజ్యాంగ(131వ సవరణ) బిల్లు లోక్‌సభలో వీగిపోయిన దరిమిలా ప్రధాని నరేంద్ర మోదీ జాతినుద్దేశించి చేసిన ప్రసంగం కొత్త రాజకీయ వివాదానికి దారి తీసింది. అధికారిక జాతీయ ప్రసంగాన్ని ప్రధాని మోదీ పక్షపాత రాజకీయ ప్రసారంగా మార్చివేశారని పలువురు విపక్ష నేతలు ఆరోపించారు. తామేమీ తప్పులు చేయలేదని.. బీజేపీ ప్రభుత్వమే తప్పులు చేసిందన్నారు. ప్రజల ఆకాంక్షలకు ప్రాతినిధ్యం వహించని ఆ పార్టీ అధికారంలోంచి దిగిపోవాలని వారు డిమాండ్ చేశారు. గత 12 ఏండ్లుగా చెప్పుకోదగ్గదేమీ సాధించలేక, నిరాశ నిస్పృహలకు లోనైన మోదీ జాతిని ఉద్దేశించి చేసే అధికారిక ప్రసంగాన్ని బురద జల్లుడు, పచ్చి అబద్ధాలతో నిండిన రాజకీయ ప్రసంగంగా మార్చారని కాంగ్రెస్ జాతీయాధ్యక్షుడు ఖర్గే విమర్శించారు.తృణమూల్ అధినాయకురాలు, పశ్చిమ బెంగాల్ సీఎం మమతా బెనర్జీ స్పందిస్తూ.. ప్రతిపాదిత నియోజకవర్గాల పునర్విభజన(డీలిమిటేషన్) ప్రక్రియ, మహిళా రిజర్వేషన్లపై ప్రధాని ప్రజలను తప్పుదోవ పట్టించారని ఆరోపించారు. మహిళా రిజర్వేషన్ల బిల్లును లోక్‌సభలో ఆమోదింపచేయడంలో విఫలమైన కారణంగా ఎన్డీయే ప్రభుత్వం ప్రజల ఆకాంక్షలకు ప్రాతినిధ్యం వహించలేదనే విషయం స్పష్టమైందని సమాజ్‌వాది పార్టీ అధ్యక్షుడు అఖిలేష్ యాదవ్ వ్యాఖ్యానించారు. అందువల్ల కేంద్రంలో అధికారంలో కొనసాగే హక్కు ఆ కూటమికి లేదన్నారు. ప్రధాని తన ప్రసంగం ద్వారా అసెంబ్లీ ఎన్నికల ప్రవర్తనా నియమావళిని ఉల్లంఘించారని సీపీఐ ఎంపీ పీ సంతోష్ కుమార్ ప్రధాన ఎన్నికల కమిషనర్ జ్ఞానేశ్ కుమార్‌కు ఆదివారం లేఖ రాశారు. దీనిపై ఈసీఐ వెంటనే జోక్యం చేసుకోవాలని ఆయన కోరారు. దూరదర్శన్, సంసద్ టీవీ వంటి ప్రజా వేదికలపై ఆ ప్రసంగాన్ని ప్రసారం చేయడం ప్రభుత్వ వనరుల దుర్వినియోగానికి పాల్పడడమేనని ఆయన ఆరోపించారు.

## మహిళలను అడ్డం పెట్టుకుని డీలిమిటేషన్ బిల్లును

# నెగ్గించుకునేందుకు కేంద్రం కుట్ర



**న్యూఢిల్లీ,ఏప్రిల్ 19 ( మహా ప్రభ)**
ప్రధాని నరేంద్ర మోదీ మహిళా రిజర్వేషన్ బిల్లు విషయంలో దేశ ప్రజలను తప్పుదోవ పట్టించడం దురదృష్టకరమని పశ్చిమబెంగాల్ ముఖ్యమంత్రి మమతా బెనర్జీ మండిపడ్డారు. స్త్రీలను అడ్డుపెట్టుకొని నియోజకవర్గాల పునర్విభజన ప్రక్రియను ముందుకు తీసుకువెళ్లడానికి కేంద్ర ప్రభుత్వం కుట్ర పన్నిందని ఆరోపించారు. అందువల్లే వారి కుతంత్రాలను ప్రతిపక్షాలు కలిసికట్టుగా తిప్పికొట్టాయని అన్నారు.ఈ కుట్ర విఫలం కావడంతో ప్రధాని మోదీ పతనం పార్లమెంట్‌లోనే మొదలయ్యిందని, అది బెంగాల్‌లోనూ కొనసాగుతుందని మమత ఆగ్రహం వ్యక్తంచేశారు. ఈ మేరకు ఆమె ఎక్స్ వేదికగా పోస్టుపెట్టారు. మహిళా రిజర్వేషన్‌ను డీలిమిటేషన్‌తో ముడిపెట్టేందుకు బీజేపీ చేసిన విఫలయత్నం.. కేంద్రం అసలు రూపాన్ని బయటపెట్టిందని విమర్శించారు. తృణమూల్ కాంగ్రెస్ ఎల్లప్పుడూ రాజకీయాల్లో మహిళల ప్రాతినిధ్యం కోసం పోరాడుతుందని, పార్లమెంట్, రాష్ట్ర శాసనసభ రెండింటిలోనూ తమ పార్టీలోనే అత్యధిక నిష్పత్తిలో ఎన్నికైన మహిళా ప్రజా ప్రతినిధులు ఉన్నారన్నారు. అలాంటి తమ పార్టీ మహిళా రిజర్వేషన్‌ను ఎందుకు వ్యతిరేకిస్తుందని ప్రశ్నించారు. రాజకీయ ప్రయోజనాల కోసం కేంద్ర ప్రభుత్వం ఈ రిజర్వేషన్‌ను డీలిమిటేషన్‌తో ముడిపెట్టడంవల్లే తాము వ్యతిరేకించామని పేర్కొన్నారు.

# టీవీకే అభ్యర్థి నామినేషన్ తిరస్కరణ..

**తమిళ రాజకీయాల్లో ఆసక్తి రేపిన విజయం నిర్ణయం..!**



**న్యూఢిల్లీ,ఏప్రిల్ 19 ( మహా ప్రభ)**
తమిళనాడు అసెంబ్లీ ఎన్నికల వేళ సేలం జిల్లా లోని ఎడప్పాడి నియోజకవర్గం లో అనూహ్య రాజకీయ పరిణామం చోటుచేసుకుంది. నటుడు విజయ్ నేతృత్వంలోని తమిళగ వెట్రి కళగం పార్టీ అభ్యర్థి నామినేషన్ తిరస్కరణకు గురైంది. దాంతో ఒక స్వతంత్ర్య అభ్యర్థికి టీవీకే మద్దతు ప్రకటించింది. టీవీకే చీఫ్ విజయ్ తీసుకున్న ఈ నిర్ణయం ఆ రాష్ట్ర రాజకీయాల్లో ఆసక్తిని రేకెత్తించింది.ఎడప్పాడి నుంచి టీవీకే తరఫున దాఖలైన నామినేషన్‌ను అధికారులు తిరస్కరించారు. దాంతో అక్కడి పార్టీ శ్రేణులు నిరాశకు గురయ్యాయి. ఈ తరుణంలో అధ్యక్షుడు విజయ్ కీలక నిర్ణయం తీసుకున్నారు. ఇదే నియోజకవర్గంలో స్వతంత్ర్య అభ్యర్థిగా బరిలో ఉన్న ప్రేమ కుమార్‌కు పార్టీ పూర్తి మద్దతు ఇస్తుందని 'ఎక్స్' వేదికగా ప్రకటించారు. ప్రేమకుమార్ తన చిరకాల మిత్రుడని, గతంలో తన అభిమాన సంఘం నిర్వాహకుడిగా పనిచేశాడని, సోదర సమానుడని విజయ్ తన పోస్టులో పేర్కొన్నారు ప్రస్తుత పరిస్థితుల్లో ప్రేమకుమార్‌కు అండగా నిలవాలని పార్టీ ఏకగ్రీవంగా నిర్ణయించిందని విజయ్ తెలిపారు. ఎడప్పాడిలోని పార్టీ కార్యకర్తలు, మద్దతుదారులు, ఓటర్లు ప్రేమ్‌కుమార్‌కు కేటాయించిన 'టెలివిజన్ సెట్' గుర్తుకు ఓటు వేసి గెలిపించాలని విజయ్ విజ్ఞప్తి చేశారు. బ్యాలెట్‌లోని గుర్తును, దాని సీరియల్ నెంబర్‌ను గుర్తించి ఓటు వేయాలని కోరారు. టీవీకే అభ్యర్థి నామినేషన్ తిరస్కరణకు గురైనప్పటికీ.. ప్రేమకుమార్‌ను టీవీకే ప్రతినిధిగానే భావిస్తున్నామని అన్నారు. ఆయన గెలుపు కోసం ప్రతి ఒక్కరూ కృషి చేయాలని విజయ్ తన సందేశంలో పేర్కొన్నారు. పార్టీ ఎదుగుదలను అడ్డుకోవాలని చూస్తున్న వారికి ప్రేమకుమార్ గెలుపు ఒక గుణపాఠం అవుతుందని విజయ్ పరోక్ష వ్యాఖ్యలు చేశారు. ఏఐఏడీఎంకే సీనియర్ నేత ఎడప్పాడి కే పళనిస్వామి ప్రాతినిధ్యం వహిస్తున్న ఈ నియోజకవర్గంలో టీవీకే మద్దతుతో బరిలో నిలిచిన స్వతంత్ర్య అభ్యర్థి కారణంగా పోటీ మరింత ఆసక్తి రేపుతోంది.

# థాంక్యూ మోడీజీ !

మొదటి తరువాయి

మోదీ ఆశీస్సులు, ప్రోత్సాహం తనకు గొప్ప బలాన్ని ఇస్తాయని ఆయన తన పోస్ట్‌లో పేర్కొన్నారు. అనంతరం పవన్ స్పందిస్తూ.. "గౌరవనీయులైన ప్రధానమంత్రి నరేంద్ర మోదీ గారికి ధన్యవాదాలు. సర్జరీ అనంతరం నా ఆరోగ్యం గురించి తెలుసుకోవడానికి సమయం కేటాయించి మాట్లాడినందుకు కృతజ్ఞతలు. నా ఆరోగ్యం పట్ల మీ ఆందోళన, నేను త్వరగా కోలుకోవాలని మీరు తెలిపిన శుభాకాంక్షలు నాకు గొప్ప బలాన్ని ఇస్తున్నాయి. మీ మార్గదర్శకత్వం, మద్దతుకు ఎల్లప్పుడూ కృతజ్ఞుడనై ఉంటాను" అని తన పోస్ట్‌లో పేర్కొన్నారు. సోదరుడి ఆరోగ్య పరిస్థితి పై చిరంజీవి కూడా తన ఎక్స్ వేదిక ద్వారా స్పందించారు. జనసేన అధినేత పవన్ కల్యాణ్ ఆరోగ్యం పరిస్థితిపై ఆయన సోదరుడు, మెగాస్టార్ చిరంజీవి స్పందించారు. ఇటీవల తీవ్ర అస్వస్థతకు గురైన పవన్ కల్యాణ్‌కు వైద్యులు శస్త్రచికిత్స నిర్వహించిన విషయం తెలిసిందే. ఈ నేపథ్యంలో తన సోదరుడి ఆరోగ్యంపై చిరంజీవి సోషల్ మీడియా వేదికగా ఒక ప్రకటన విడుదల చేశారు. "కల్యాణ్ బాబుకు వైద్య పరీక్షలు విజయవంతంగా పూర్తయ్యాయి. ప్రస్తుతం ఆయన ఆరోగ్యం నిలకడగా ఉన్నది. వేగంగా కోలుకుంటున్నారు. ఆందోళన చెందుతున్న అభిమానులకి, క్షేమం కోరుకున్న ప్రతి ఒక్కరికీ ధన్యవాదాలు" అని చిరంజీవి పేర్కొన్నారు.

# మహిళలకు..ఉచిత వైద్యం

మొదటి తరువాయి

**ముఖ్యమైన హామీలు:**

బెంగాల్‌లో బీజేపీ ప్రభుత్వం ఏర్పడగానే మహిళలకు రూ. 5 లక్షల వరకు ఉచిత వైద్య సేవలు అందిస్తామని ప్రధాని హామీ ఇచ్చారు. ఎవరికైనా కిడ్నీ సంబంధిత సమస్యలు ఉంటే ప్రభుత్వ ఆసుపత్రుల్లో ఉచితంగా డయాలసిస్ సౌకర్యం కల్పిస్తామన్నారు. ప్రస్తుతం చర్చనీయాంశమైన 'మాతృశక్తి భరోసా కార్డు' ద్వారా బెంగాల్‌లోని ప్రతి సోదరికి ఏడాదికి రూ. 36,000 ఆర్థిక సాయం అందుతుందని తెలిపారు. అలాగే గర్భిణీ స్త్రీలకు రూ. 21,000, శిశువు జన్మించిన తర్వాత కేంద్రం తరపున మరో రూ. 5,000 అందజేస్తామన్నారు.

మహిళా రాష్ట్రపతిని అవమానించారు:

దేశ ప్రథమ పౌరురాలు, ఒక గిరిజన మహిళ అయిన రాష్ట్రపతి ద్రౌపది ముర్ము బెంగాల్ పర్యటనకు వస్తే టీఎంసీ ప్రభుత్వం కనీసం గౌరవించలేదని మోదీ ఆగ్రహం వ్యక్తం చేశారు. మహిళా సాధికారత గురించి మాట్లాడే మమత, అసలు మహిళల పట్ల ఎలాంటి గౌరవం ఉందో దీనిని బట్టి అర్థం చేసుకోవచ్చని విమర్శించారు. పశ్చిమ బెంగాల్ అభ్యున్నతి కోసం ఈసారి బీజేపీకి అవకాశం ఇవ్వాలని ఆయన కోరారు.

# రెచ్చిపోయిన ఉత్తర కొరియా..

మొదటి తరువాయి

ప్రయాణించి సముద్రంలో పడినట్లు తెలుస్తోంది. గత కొంతకాలంగా అమెరికా, దక్షిణ కొరియాలు జరుపుతున్న ఉమ్మడి సైనిక విన్యాసాలకు నిరసనగా కిమ్ జోంగ్ ఉన్ ఈ చర్యకు పాల్పడినట్లు విశ్లేషకులు భావిస్తున్నారు. క్షిపణి ప్రయోగం అనంతరం జపాన్ ప్రధానమంత్రి కార్యాలయం అత్యవసర సమావేశం నిర్వహించింది. తమ దేశ రక్షణ వ్యవస్థలను అప్రమత్తం చేశామని, ఎలాంటి పరిస్థితినైనా ఎదుర్కోవడానికి సిద్ధంగా ఉన్నామని జపాన్ ప్రకటించింది. ఈ క్షిపణి ప్రయోగాన్ని అమెరికా తీవ్రంగా ఖండించింది. ఇది ఐక్యరాజ్యసమితి భద్రతా మండలి తీర్మానాలను ఉల్లంఘించడమేనని స్పష్టం చేసింది. పొరుగు దేశాల భద్రతకు ముప్పు కలిగించే ఇలాంటి చర్యలు మానుకోవాలని ఉత్తర కొరియాకు సూచించింది. మరోవైపు ఉత్తర కొరియా అధినేత కిమ్ జోంగ్ ఉన్ స్వయంగా ఈ క్షిపణి పరీక్షలను పర్యవేక్షించినట్లు తెలుస్తోంది. తమ దేశ రక్షణ సామర్థ్యాన్ని మరింత బలోపేతం చేస్తామని, శత్రువుల కవ్వింపు చర్యలకు తగిన రీతిలో బుద్ధి చెబుతామని ఆయన వ్యాఖ్యానించినట్లు అక్కడి మీడియా వెల్లడించింది. ఈ ప్రయోగం వల్ల అంతర్జాతీయంగా మరోసారి ఉద్రిక్తతలు పెరిగే అవకాశం కనిపిస్తోంది.


# డ్రగ్స్ కట్టడికి ముమ్మర చర్యలు

మొదటి తరువాయి

తెలిపారు. విద్యా సంస్థలపై ప్రత్యేక దృష్టి సారించి డ్రగ్స్ సరఫరాను అడ్డుకుంటామని స్పష్టం చేశారు. విద్యా వ్యవస్థలో మార్పులు తీసుకువస్తామని, పాఠశాలలు, కళాశాలల్లో అవగాహన సదస్సులు ఏర్పాటు చేస్తామని పేర్కొన్నారు. లక్ష్యసాధనలో తమ కూడా ఒక భాగం అవుతామని గవర్నర్ గారితో సీఎం రేవంత్ రెడ్డి అన్నారు. రాష్ట్ర ప్రయోజనాల దృష్ట్యా అన్ని నిర్ణయాలను తీసుకుంటామని సీఎం రేవంత్ రెడ్డి పేర్కొన్నారు.

# నేషనల్ హైవేలపై పార్కింగ్ నిషేధం

న్యూఢిల్లీ,



దేశ వ్యాప్తంగా రోడ్డు భద్రతను మెరుగుపరిచేందుకు సుప్రీంకోర్టు సమగ్ర మార్గదర్శకాలను జారీ చేసింది. వీటిలో జాతీయ రహదారులపైన భారీ వాహనాల పార్కింగ్ నిషేధం, రోడ్డు పక్కన అక్రమ కట్టడాలపై కఠిన చర్యలు వంటివి ఉన్నాయి. నివారించగ్గ రోడ్డు ప్రమాద మరణాలు జీవించే హక్కును ఉల్లంఘిస్తాయని కోర్టు స్పష్టం చేసింది. నిర్దిష్ట కాలపరిమితి లోగా చర్యలు తీసుకోవాలని అధికారులను సుప్రీంకోర్టు శనివారం ఆదేశించింది. దేశంలోని మొత్తం రోడ్ల పొడవులో కేవలం 2 శాతం మాత్రమే ఉన్న నేషనల్ హైవేలు అన్ని రోడ్డు మరణాల్లో మాత్రం దాదాపు 30 శాతానికి కారణమవుతున్నాయని జస్టిస్ జేకే మహేశ్వరి, జస్టిస్ ఏఎస్ చందూర్కర్‌తో కూడిన ధర్మాసనం పేర్కొంది. అక్రమ పార్కింగ్ లేదా బ్లాక్‌స్పాట్‌లు వంటి నివారించదగిన ప్రమాదాల కారణంగా ఒక్క ప్రాణం పోయినా అది ప్రభుత్వ రక్షణ ఛత్రం విఫలమైనట్టేనని కోర్టు స్పష్టం చేసింది. ఈ మేరకు కేంద్ర రోడ్డు, రవాణా శాఖ, జాతీయ రహదారుల సంస్థ, రాష్ట్రాలు/కేంద్రపాలిత ప్రాంతాలకు సుప్రీంకోర్టు ఆదేశాలు జారీ చేసింది. ఎన్‌హెచ్‌ఏఐ, రాష్ట్ర పోలీసులు, రవాణా శాఖల అధికారులు 60 రోజుల్లోగా ఈ ఆదేశాలను తప్పనిసరిగా పాటించాలని ఆదేశించింది. నేషనల్ హైవేలకు చెందిన రైట్ ఆఫ్ వే(ఆర్‌వోడబ్ల్యూ) పరిధిలో కొత్త వాణిజ్య నిర్మాణాల నిర్మాణం లేదా కార్యకలాపాలను కూడా కోర్టు నిషేధించింది.

# మండుటెండల్లో... వానలు

మొదటి తరువాయి



తెలంగాణ డెవలప్‌మెంట్ ప్లానింగ్ సొసైటీ నివేదిక ప్రకారం రాష్ట్రంలో అన్ని జిల్లాల్లోనూ పగటి పూట ఉష్ణోగ్రతలు 40 డిగ్రీలకుపైగా నమోదవుతున్నాయి. దీంతో ఆయా జిల్లాలకు ఆరెంజ్ హెచ్చరికలను జారీ చేసింది. రానున్న రెండు రోజుల పాటు ఉష్ణోగ్ర తల్లో పెద్దగా మార్పులేమీ ఉండబోవని వాతావరణ శాఖ ప్రకటిం చింది. రాష్ట్రంలో వచ్చే మూడ్రోజుల పాటు పలు జిల్లాల్లో 30 నుంచి 40 కిలోమీటర్ల వేగంతో కూడిన ఈదురుగాలులతో తేలికపాటి నుంచి మోస్తరు వానలు పడే అవకాశాలున్నాయనీ, ఒకటెండ్రు చోట్ల వడగండ్లు కూడా పడొచ్చని హెచ్చరించింది. ఈ మేరకు ఆయా జిల్లాలకు ఎల్లో హెచ్చరికను జారీ చేసింది. ఆ జాబితాలో కొమ్రంభీమ్ అసిఫాబాద్, జగిత్యాల, రాజన్నసిరిసిల్ల, భద్రాద్రి కొత్తగూడెం, ఖమ్మం, సిద్దిపేట, రంగారెడ్డి, హైదరాబాద్, మేడ్చల్ మల్కా జిగిరి, వికారాబాద్, సంగారెడ్డి, నిర్మల్, నిజామాబాద్, మంచి ర్యాల, మెదక్, కామారెడ్డి ఉన్నాయి. ఆదివారం రాత్రి 9:30 గంటల వరకు రాష్ట్రంలో 98 ప్రాంతాల్లో వర్షం పడింది. అందులో జీహెచ్‌ఎంసీ పరిధిలోనే 33 చోట్ల తేలికపాటి నుంచి మోస్తరు వర్షపాతం నమోదైంది. అక్కడక్కడ వడగండ్ల వానతో జనం సేదదీరారు.

# పెద్దన్నకు. హెచ్చరిక!

మొదటి తరువాయి

ప్రాంతాల్లో క్షిపణి వ్యవస్థలను మోహరించినట్లు ఇరాన్ వెల్లడించింది.

రక్షణ ఒప్పందాలపై అమెరికా అభ్యంతరాలు

కొంతకాలంగా ఇరాన్ అణు కార్యక్రమాలు, రక్షణ ఒప్పందాలపై అమెరికా అభ్యంతరాలు వ్యక్తం చేస్తోంది. దీనికి తోడు పశ్చిమాసియాలోని కీలక జలసంధుల్లో అమెరికా నౌకాదళం గస్తీ పెంచడం వివాదాన్ని మరింత తీవ్రం చేసింది. దీనికి ప్రతిగా ఇరాన్ తన సైనిక శక్తిని ప్రదర్శిస్తూ, అత్యాధునిక డ్రోన్లు, సుదూర క్షిపణులను ప్రదర్శనకు ఉంచింది. ఇరాన్ హెచ్చరికలతో ప్రపంచ దేశాల్లో ఆందోళన వ్యక్తమవుతోంది. చిన్న పొరపాటు జరిగినా అది పెద్ద యుద్ధానికి దారితీసే ప్రమాదం ఉందని విశ్లేషకులు అభిప్రాయపడుతున్నారు. అగ్రరాజ్యం సహా శాంతియుత పరిష్కారానికి పిలుపునిస్తున్నప్పటికీ ఏ దేశాలూ వెనక్కి తగ్గడం లేదు.

## నా ప్రతినిధులు పాకిస్థాన్‌కు వెళ్తున్నారు..

మొదటి తరువాయి

ఆదివారం ట్రుత్ సోషల్ వేదికగా అమెరికా అధినేత 'మేము రెఢీ.. మీ సంగతేంటీ. ఈసారి ఒప్పందం కుదరకుంటే వినాశనమే' అని ఇరాన్‌ను హెచ్చరించారు. పశ్చిమాసియాలో కాల్పుల విరమణ గడువు ముగుస్తున్న వేళ అమెరికా అధ్యక్షుడు డొనాల్ట్ ట్రంప్ మళ్లీ చర్చల ఊసెత్తారు. ఇస్లామాబాద్‌లో వారం క్రితం జరిపిన మొదటి విడత చర్చలు విఫలమవ్వడం, హర్మూజ్‌పై ఇరాన్ మళ్లీ ఆంక్షలు విధించడంతో ట్రంప్ మాట్లడుకుందాం రండి అని ఆహ్వానిస్తూనే బెట్టు చేశారంటే నాశనం చేస్తామని హెచ్చరించారు. పశ్చిమాసియాలో కాల్పుల విరమణ గడువు ముగుస్తున్న వేళ అమెరికా అధ్యక్షుడు డొనాల్ట్ ట్రంప్ మళ్లీ చర్చల ఊసెత్తారు. ఇస్లామాబాద్‌లో వారం క్రితం జరిపిన మొదటి విడత చర్చలు విఫలమవ్వడం, హర్మూజ్‌పై ఇరాన్ మళ్లీ ఆంక్షలు విధించడంతో ట్రంప్ మాట్లడుకుందాం రండి అని ఆహ్వానిస్తూనే బెట్టు చేశారంటే నాశనం చేస్తామని హెచ్చరించారు.

# పశ్చిమబెంగాల్‌లో 7 లక్షల కొత్త ఓట్లు

**-జాబితాలో జత చేసిన ఈసీ..**
**-మరో నాలుగు రోజుల్లో పోలింగ్ ఉండగా**
**-యాడింగ్‌పై అనుమానాలు**




కోల్‌కతా

మరో నాలుగు రోజుల్లో పశ్చిమ బెంగాల్‌లో తొలి దశ ఎన్నికల పోలింగ్ జరగనుంది. పోలింగ్‌కు సరిగ్గా నాలుగు రోజుల ముందు బెంగాల్‌లో కీలక పరిణామం చోటుచేసుకుంది. ఓటరు జాబితాలో కేంద్ర ఎన్నికల సంఘం (సీఈసీ) సుమారు ఏడు లక్షల మంది కొత్త ఓటర్లను చేర్చింది. అయితే ఈ అదనపు ఓటర్ల వయసు, వారు పురుష లేదా మహిళా ఓటర్లా అనే విషయాన్ని సీఈసీ వెల్లడించకపోవడం గమనార్హం. అలాగే ఓటర్ల జాబితాలో చేర్చడం కోసం అందిన ఫారం-6 దరఖాస్తుల సంఖ్యను గానీ, వాటిలో ఎన్ని తిరస్కరణకు గురయ్యాయో అనే విషయాన్నీ వెల్లడించలేదు. ఎన్నికలకు కొద్ది రోజుల ముందే బెంగాల్ ఓటరు జాబితాల్లో లక్షలాది మందిని చేర్చడం రాజకీయంగా ప్రాధాన్యం సంతరించుకుంది. ఇప్పటికే కేంద్ర ఎన్నికల సంఘంపై టీఎంసీ, ఇతర ప్రతిపక్షాలు విమర్శలు గుప్పిస్తున్న తరుణంలో ఈ పరిణామం చోటుచేసుకోవడం గమనార్హం.

ఈ కొత్త ఓటర్లలో సుమారు 3.22 లక్షల మంది మొదటిదశ పోలింగ్‌లో (ఏప్రిల్ 23న) ఓటు వేయనుండగా, మిగిలిన 3.88 లక్షల మంది ఓటర్లు రెండో దశ పోలింగ్‌లో (ఏప్రిల్ 29న) తమ ఓటు హక్కును వినియోగించుకోనున్నారని ఎన్నికల సంఘం సీనియర్ అధికారి ఒకరు తెలిపారు. నిబంధనలకు అనుగుణంగా మొత్తం గణాంకాలను విడుదల చేశామని పేర్కొన్నారు. వివరణాత్మక సమాచారాన్ని తర్వాత విడుదల చేస్తామని ప్రకటించారు. ప్రస్తుతం రాష్ట్రంలో మొత్తం ఓటర్ల సంఖ్య 6,82,51,008గా ఉందని, మరిన్ని పేర్లు చేరితే ఈ సంఖ్య పెరిగే అవకాశం ఉందని వెల్లడించారు.


పోలీస్ ఉన్నతాధికారులతో సీఈసీ మీటింగ్

రాష్ట్రంలో మరికొద్ది రోజుల్లో ఎన్నికల పోలింగ్ జరగనున్న నేపథ్యంలో బెంగాల్ ప్రధాన ఎన్నికల అధికారి మనోజ్ కుమార్ అగర్వాల్ శనివారం సీనియర్ పోలీస్ అధికారులతో వర్చువల్ సమీక్షా సమావేశం నిర్వహించారు. పోలింగ్ రోజున ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగ కూడదని, అలాంటి వాటిని ఎట్టి పరిస్థితుల్లోనూ సహించబోమని స్పష్టం చేశారు. గత ఎన్నికల సమయంలో హింసకు పాల్పడిన నిందితులను అరెస్టు చేయడంలో జరుగుతున్న జాప్యాన్ని అగర్వాల్ ప్రశ్నించారు. అలాగే తరచూ నేరాలకు పాల్పడేవారిని, ఎన్నికల సంబంధిత నేరాల చరిత్ర ఉన్నవారిని గుర్తించాలని ఆదేశించారు.

# రోడ్డు భద్రత అందరి బాధ్యత

మొదటి తరువాయి

భాగంగా జిల్లా పోలీస్ శాఖ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన "రోడ్డు సేఫ్టీ" పోస్టర్ ఆవిష్కరణ కార్యక్రమంలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా సమాచార పౌర సంబంధాల శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాస రెడ్డి, రాష్ట్ర పంచాయతీరాజ్, గ్రామీణాభివృద్ధి గ్రామీణ నీటి సరఫరా, మహిళా, శిశు సంక్షేమ శాఖ మంత్రి ధనసరి అనసూయ సీతక్క పాల్గొని పోస్టర్ ఆవిష్కరణ చేసి కార్యక్రమాన్ని ప్రారంభించారు. జిల్లా వ్యాప్తంగా రోడ్డు భద్రత అవగాహన ర్యాలీలో పాల్గొని రోడ్డుపై వాహనదారులకు హెల్మెట్లను ధరింపజేసి బైక్ ర్యాలీని మంత్రి పొంగులేటి శ్రీనివాస రెడ్డి జెండా ఊపి ప్రారంభించారు. అనంతరం వేదికపై ఏర్పాటు చేసిన రోడ్డు భద్రత సదస్సులో పాల్గొన్న సందర్భంగా మంత్రి పొంగులేటి శ్రీనివాస రెడ్డి మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం అత్యంత ప్రతిష్టాత్మకముగా 30 రోజుల ప్రజా పాలన విజయోత్సవ కార్యక్రమాన్ని చేపట్టడం జరిగిందని, రాష్ట్ర ప్రభుత్వం చేపట్టిన ప్రతి సంక్షేమ పథకాలను ప్రజలకు పట్ల అవగాహన కల్పించడం జరుగుతుందని తెలిపారు.



ట్రాఫిక్ నిబంధనల పట్ల అవగాహన కల్పించడం జరుగుతుందని తెలిపారు. లైన్ డ్రైవింగ్ కార్యక్రమంలో భాగంగా రోడ్డు భద్రత నియమాలను ప్రతి ఒక్క వాహనదారుడు కూడా తప్పకుండా పాటించాలని, సురక్షిత ప్రయాణాన్ని కుటుంబాలకు సంతోషాన్ని కలిగిస్తుందని స్పష్టం చేశారు. వాహనాలు నడిపే వ్యక్తులు తప్పనిసరిగా సీట్ బెల్ట్ ధరించాలని, డ్రైవింగ్ చేయడంలో నియమం యొక్క ప్రాధాన్యత తప్పనిసరి పాటించాలని, పోలీసు శాఖ వాహన తనిఖీలు చేసేది కేవలం ప్రజా సంక్షేమం కోసమే అని, ప్రతి ఒక్కరు పోలీస్ శాఖకు సహకరించాలని. మీరు కోసం మీ ఇంట వేచి చూస్తుందని మీరే ఉండాలని ప్రయాణాన్ని గమ్యస్థానానికి చేరుకునేలా మీరు చూడాలని, గురు కనిపెడుతూ జాగ్రత్తగా డ్రైవింగ్ చేస్తూ సురక్షితంగా ఇంటికి చేరుకోవాలని సూచించారు. ఈ సందర్భంగా మంత్రి సీతక్క మాట్లాడుతూ అతివేగంతో కుటుంబాలను అగాధంలోకి తోయవద్దని, నియమాలను పాటించి సురక్షిత ప్రయాణాన్ని పెంపొందించుకోవాలని సూచించారు.

ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ దివాకర టి.ఎస్. మాట్లాడుతూ ప్రతి ఒక్కరు కూడా రోడ్డు భద్రత నియమాలను పాటించాలని వాహనాల ఫిట్‌నెస్‌ను తనిఖీ చేసుకొని నిర్ణీత సమయానికి చేరుకోవాలి. రోడ్డు ప్రమాదాల్లో మరణిస్తున్న వారిని చూస్తే చాలా బాధగా అనిపిస్తుంది. రోడ్డు భద్రత నియమాలను పాటించడంలో తప్పు లేదు. ఈ కార్యక్రమంలో ఎస్పీ కె. శబరీష్, ఎంపీ పోరిక బలరాం నాయక్, ములుగు జిల్లా జడ్పీ చైర్మన్ కుసుమ జగదీష్, అదనపు కలెక్టర్లు, మున్సిపల్ చైర్మన్లు, కౌన్సిలర్లు మరియు అధికారులు పాల్గొన్నారు.

# ఫేక్ కంటెంట్ తొలగించండి

మొదటి తరువాయి

ఎలక్షన్ కోడ్ అమలులోకి వచ్చినప్పటి నుంచి నేటి వరకు సీ-విజిల్ (జ-ఎఱస్త్రఱశ్రీ) ద్వారా సుమారు 3,10,393 ఫిర్యాదులు అందినట్లుగా కమిషన్ పేర్కొంది. వీటిలో సుమారు 90 శాతం ఫిర్యాదులను కేవలం 100 నిమిషాల్లోనే పరిష్కరిస్తూ కమిషన్ సరికొత్త రికార్డును నెలకొల్పింది. ఏవైనా కంటెంట్‌పై అభ్యంతరాలు ఉంటే రాజకీయ పార్టీల ప్రతినిధులు వెంటనే కమిషన్ దృష్టికి తీసుకురావాలని ఈసీ సూచించింది. అదే సమయంలో ఫేక్ వీడియోల విషయంలో తప్పుడు సమాచారాన్ని ప్రచారం చేసే వారు ఎంతటి వారైనా చర్యలు తప్పవని కమిషన్ గట్టిగా హెచ్చరించింది. రాజ్యాంగబద్ధమైన ఎన్నికల నిర్వహణలో ప్రజలను తప్పుదోవ పట్టించేలా ఎలాంటి వార్తలు రాకుండా చూడటం తమ బాధ్యత అని కేంద్ర ఎన్నికల సంఘం పేర్కొంది. దీనికోసం ప్రత్యేకంగా ఐటి విభాగం నిరంతరం పనిచేస్తుందని, ఇప్పటికే దాదాపు 11 వేలకి పైగా ఫేక్ కంటెంట్‌లను గుర్తించి వాటిని తొలగించినట్లు కమిషన్ పేర్కొంది. రాజకీయ పార్టీలు స్వచ్ఛందంగా తమ సోషల్ మీడియా పేజీల ద్వారా ఎలాంటి తప్పుడు సమాచారాన్ని ప్రజలకు చేరవేయకుండా జాగ్రత్త పడాలని ఈసీ విజ్ఞప్తి చేసింది. అలాగే ఎన్నికల నియమావళిని ప్రతి ఒక్క పార్టీ నాయకుడు కూడా తప్పకుండా పాటించాలని, గడువులోగా ఫిర్యాదులను పరిష్కరించడమే తమ ప్రధాన ఉద్దేశమని ఈసీ పేర్కొంది. రాబోయే ఎన్నికల నేపథ్యంలో సోషల్ మీడియా ప్లాట్‌ఫామ్‌లతో ఇప్పటికే పలు విడతలుగా చర్చలు జరిపినట్లు కూడా కమిషన్ తెలిపింది. ప్రజలు కూడా సోషల్ మీడియాలో వస్తున్న తప్పుడు ప్రచారాలను నమ్మకుండా జాగ్రత్త పడాలని సూచించింది. ఎవరైనా తప్పుడు సమాచారాన్ని సోషల్ మీడియాలో ప్రచారం చేస్తే వారిపై కూడా కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించింది. అటు కేంద్ర ప్రభుత్వం, ఇటు రాష్ట్ర ప్రభుత్వాల ఎన్నికల అధికారులు సోషల్ మీడియాలో ఎప్పటికప్పుడు పర్యవేక్షణ చేస్తూ ఫేక్ సమాచారాన్ని అరికట్టేలా కృషి చేస్తున్నామని కమిషన్ పేర్కొంది. ఎన్నికల నియమావళిని ఉల్లంఘిస్తే ఎలాంటి పక్షపాతం లేకుండా చర్యలు తీసుకుంటామని ఈసీ గట్టిగా హెచ్చరించింది. ఈ ప్రక్రియలో రాజకీయ పార్టీల సహకారం ఎంతో అవసరమని కమిషన్ భావిస్తోంది. ఇప్పటికే పలు రాజకీయ పార్టీల నేతలు ఈసీ నిర్ణయాన్ని స్వాగతిస్తూ సోషల్ మీడియాలో బాధ్యతాయుతంగా వ్యవహరిస్తామని పేర్కొన్నారు. వచ్చే ఎన్నికల్లో సుమారు 15 కోట్ల మంది ఓటర్లు పాల్గొంటారని, వీరందరికీ ఎలాంటి తప్పుడు సమాచారం చేరకుండా చూడటమే తమ లక్ష్యమని ఈసీ పేర్కొంది. ఇందుకు సంబంధించి పూర్తి స్థాయి విధి విధానాలను ఇప్పటికే ఆయా జిల్లాల ఎన్నికల అధికారులకు పంపినట్లు కమిషన్ తెలిపింది.

## సంపాదకీయం

# విపక్షాల ఐక్యతను బలోపేతం చేసిన మోడీ !



ప్రజాస్వామ్యంలో నిరంకుశం చేస్తామంటే కుదరదు. ప్రతి విషయంలోనూ అలాగే వ్యవహరిస్తున్న మోడీ, ఇప్పుడు 131వ రాజ్యాంగ సవరణ విషయంలోనూ అలాగే చేసారు. మహిళా బిల్లు సందర్భంగా సరిగ్గా అదే జరిగింది. బిజెపి నిరంకుశ విధానంపై ఓ రకంగా తిరుగుబాటుగానే భావించాలి. అలాగే విపక్షాలను ఐక్యం చేసిన ఘనత కూడా మోడీదనే చెప్పాలి. వారి ఓటు చెక్కుచెదరకుండా వేయగలిగారు. అలాగే వారంతా ఒక్కటిగా నిలబడేలా చేశారు. ఇది భవిష్యత్ రాజకీయాలకు కీలక మలుపుగా భావించాలి. అందుకే 131వ రాజ్యాంగ సవరణ వీగిపోయింది. ఇకపోతే మహిళా బిల్లు వేరు..డీ లిమిటేషన్ వేరు. 2023లోనే దీనిని ఆమోదించి, 2029 నుంచి అమల్లోకి తీసుకుని వస్తామని గతంలోనే చెప్పారు. అనూహ్యంగా ఇప్పుడు రెండూ కలగలిపి తీసుకుని రావడం ద్వారా బిజెపికి శృంగభంగం తప్పలేదు. నిజానికి ఈ బిల్లులను తీసుకుని వచ్చే ముందు అఖిలపక్షంలో చర్చించలేదు. విపక్షాలను విశ్వాసంలోకి తీసుకోలేదు. సొంతపార్టీలో చర్చించలేదు. ఎన్‌డిఎ పక్షాలతోనూ చర్చించలేదు. బహుశా మోడీ, అమిత్ షాలు మాత్రమే చర్చించుకుని ఈ సవరణ బిల్లుకు యత్నించి ఉంటారు. బహుశా వారు ఇలాంటి పరిణామం ఎదురవుతుందని కూడా ఊహించ ఉంటారు. దీనిని ఆసరాగా చేసుకుని విపక్షాలను ఎండగట్టాలన్న ఉద్దేశం కూడా ఇందులో దాగి ఉంటుంది. అయితే విపక్షాల ఐక్యత ఇప్పుడు మోడీకి సవాల్ కానుంది. మొన్న సార్వత్రిక ఎన్నికల్లో బిజెపి సంపూర్ణ మెజార్టీ కోల్పోయింది. కేవలం ఎన్‌డిఎ పక్షాల మద్దతుతో ప్రభుత్వం కొనసాగుతోంది. కనీసం ఎన్‌డిఎ పక్షాలతో అయినా మోడీ సమగ్రంగా చర్చించి ఉంటారని అనుకోవడానికి లేదు. ఒకప్పుడు బిజెపిలో మేధావి వర్గం ఉండేది. ఏదైనా సమస్యను ముందు పార్టీలో మేధావి వర్గంతో చర్చించేవారు. ఎత్తులు వేసేవారు. కానీ మోడీ వచ్చాక పెద్దలను దూరం పెట్టారు. ఇప్పుడు పెద్దా, చిన్నా అంతా ఆయనే. అందుకే మహిళా బిల్లు ముసుగులో డీలిమిటేషన్ తీసుకుని రావాలన్న ఎత్తుగడలను ప్రతిపక్షాలు ఉమ్మడి గా చిత్తుచేశాయి. మహిళా బిల్లును ఉన్నపళంగా అమలు చేయడానికి విపక్షాలు సిద్దంగా ఉన్నాయి. కానీ మోడీ ఎందుకనో అలా చేయకుండా మెలికి పెట్టారు. డీలిమిటేషన్ వల్ల కూడా సభ్యుల సంఖ్య పెరిగితే కూడా నష్టమే. 542 స్థానాలు ఉన్న లోక్‌సభ 600 వరకు పెరిగితే ఫర్వాలేదు. కానీ 816 లేదా 850కి పెంచాలన్న తీరు మాత్రం ఆమోదించదగ్గది కాదు. రాజకీయంగా పదవులు పెరిగితే దేశానికి నష్టమే తప్ప లాభం లేదు. పార్లమెంట్ ప్రత్యేక సమావేశాల్లో బిజెపి వ్యవహరించిన తీరు, దానిని తరిస్కరించిన వైనం బిజెపికి గుణపాఠం కావాలి. ఇప్పటికైనా మేల్కొని ప్రజాస్వామ్య బద్దంగా పాలన చేయకుంటే విపక్షాలు మరింత ఐక్యం అవుతాయని నిరూపించాయి. ఇప్పటికే సర్ ప్రక్రియ సెగరేపుతోంది. ఇప్పుడు 131 సవరణ తోడయ్యింది. ప్రజలు ఎప్పుడూ బిజెపి వెంటే ఉంటారని అనుకోవడానికి లేదు. తాజా 131 సవరణ ప్రతిపాదన దక్షిణాదిలో కూడా తీవ్ర చర్చకు దారితీసింది. తమకున్న అధికారం పోతోఉందని, తమ ప్రాతినిధ్యానికి విలువ ఉండదన్న భావనలో ఇక్కడి నేతలు వచ్చారు. అందుకే దక్షిణ్యాది నేతలు కేంద్ర ప్రభుత్వం హడావిడిగా తెచ్చిన నియోజకవర్గాల పునర్విభజన బిల్లుకు వ్యతిరేకంగా పోరాటం చేసారు. మోదీ సర్కారుకు ఓటమి రుచి చూపించారు. మహిళా రిజర్వేషన్ బిల్లును ముందుపెట్టి.. డీలిమిటేషన్ బిల్లును ఆమోదింపజేసుకోవాలన్న కేంద్ర ఎత్తుగడను లోక్‌సభలో శుక్రవారం మూకుమ్మడిగా తిప్పికొట్టడం వెనక ఈ ఐక్యత స్పష్టంగా కనిపించింది. మహిళా రిజర్వేషన్ చట్ట సవరణ బిల్లు సభలో వీగిపోయేలా చేయటంలో దక్షిణాది రాష్ట్రాల ఎంపీలు కూడా కీలకపాత్ర పోషించారు. ఆంధ్రప్రదేశ్‌లోని పార్టీలు మినహా తెలంగాణ, కేరళ, తమిళనాడు, కర్ణాటకలోని ఎన్డీయే యేతర పార్టీల ఎంపీలంతా ఈ బిల్లును మరో ఆలోచనకు తావులేకుండా తిరస్కరించారు. తమిళనాడుకు చెందిన 38మంది, కేరళలోని 20 మంది, తెలంగాణలోని 9మంది, కర్ణాటకలోని 9 మంది ఎన్డీయే యేతర ఎంపీలు డీలిమిటేషన్ బిల్లును అడ్డుకోవటంలో కీలకపాత్ర పోషించారు. డీలిమిటేషన్ బిల్లును బహిరంగా తగులబెట్టి తమ నిరసన ఏ స్థాయిలో ఉంటుందో చూడాలని కేంద్రాన్ని తమిళనాడు సిఎం స్టాలిన్ సవాల్ చేశారు. పార్లమెంటులోనూ తమిళనాడు ఎంపీలు నల్ల దుస్తులు ధరించి బిల్లుకు వ్యతిరేకంగా బలంగా పోరాటం చేశారు. కొత్తగా జనాభా లెక్కలను సేకరించకుండానే మోదీ సర్కారు ఏకపక్షంగా, హడావిడిగా డీలిమిటేషన్‌కు పూనుకోవటంపై అందరిలోనూ అనుమానాలు బలపడ్డాయి. కేంద్రం దక్షిణాదికి ద్రోహం చేస్తోందని ఎలుగెత్తారు. తమ రాష్ట్రాల ప్రాతినిధ్యం లేకుండానే భవిష్యత్తులో ఉత్తరాది బలంతో కేంద్రంలో ప్రభుత్వం ఏర్పాటు జరిగేలా దక్షిణాది ప్రాతినిధ్యంతో పనిలేకుండా చేయటమే మోదీ సర్కారు అసలు లక్ష్యమని విమర్శలు గుప్పించారు. రాజ్యాంగాన్ని బలహీనపర్చి, దేశ ఎన్నికల ముఖచిత్రాన్నే మార్చేయాలని కేంద్రం కుట్ర చేస్తోందని కమ్యూనిస్టు పార్టీలు కూడా పోరాటం చేశాయి. అందుకే కసిగా ఉన్న స్టాలిన్ 'ఢిల్లీని తమిళనాడు ఓడించింది' అని ప్రకటించారు. ఈ క్రమంలో ఇప్పుడు బిజెపి పునరాలోచన చేయాలి. పెద్దలను, మేధావులను గౌరవించడం అలవాటు చేసుకవాలి. కీలకమైన ఇలాంటి సవరణల సందర్భంలో విపక్షాలను విశ్వాసంలోకి తీసుకోవాలి. డీలిమిటేషన్ కూడా లిమిట్ దాటకుండా సీట్లను కుదించాలి. అందరి ఆమోదంతో మళ్లీ బిల్లును ప్రవేశ పెట్టడం ద్వారా ముందుగా మహిళా బిల్లుకు ఆమోదం దక్కేలా చూడాలి. అప్పుడే పోయిన పరువు కొంతయినా దక్కుతుంది. అంతే తప్ప మహిళా బిల్లును వ్యతిరేకించారన్న ప్రచారం ఫలితం ఇవ్వదని గుర్తించాలి.

# హైదరాబాద్‌ను మాదకద్రవ్యాల రహిత నగరంగా తీర్చిదిద్దేందుకు కఠిన చర్యలు

### పోలీస్ కమిషనర్ వీసీ సజ్జనర్

**హైదరాబాద్, ఏప్రిల్ 19 ( మహా ప్రభ)**
హైదరాబాద్‌ను మాదకద్రవ్యాల రహిత నగరంగా మార్చే లక్ష్యంతో పోలీసులు కఠిన చర్యలు చేపడుతున్నట్లు హైదరాబాద్ పోలీస్ కమిషనర్ వీసీ సజ్జనర్ తెలిపారు. సికింద్రాబాద్‌లోని గాంధీ ఆసుపత్రిలో ఏర్పాటు చేసిన డీ-అడిక్షన్ కేంద్రాన్ని శు క్రవారం ఆయన సందర్శించారు. ఇటీవల టాస్క్ ఫోర్స్ పోలీసులు నిర్వహించిన డ్రగ్ టెస్టుల్లో పాజిటివ్‌గా తేలిన రౌడీ షీటర్లతో నేరుగా మాట్లాడి వారి ఆరోగ్య పరిస్థితి, వ్యసనం నుంచి బయటపడేందుకు తీసుకుంటున్న చర్యలపై వివరాలు తెలుసుకున్నారు. కుటుంబ సభ్యులతో కూడా మాట్లాడి బాధితులకు మానసిక ధైర్యం ఇవ్వాలని సూచించారు. అనంతరం వైద్యులతో సమావేశమై కౌన్సెలింగ్ విధానం, చికిత్స ప్రక్రియపై సమీక్ష నిర్వహించారు. నగరంలో శాంతిభద్రతలకు భంగం కలిగించే రౌడీ షీటర్ల కదలికలపై ప్రత్యేక నిఘా ఉంచినట్లు ఆయన తెలిపారు. మొత్తం 239 మంది రౌడీ షీటర్లకు డ్రగ్ పరీక్షలు నిర్వహించగా, 188 మందికి డ్రగ్స్ వినియోగం ఉన్నట్లు గుర్తించామని వెల్లడించారు. ప్రస్తుతం 35 మంది గాంధీ డీ-అడిక్షన్ కేంద్రంలో చికిత్స పొందుతుండగా, మిగిలిన



వారికి ఇతర కేంద్రాల్లో కౌన్సెలింగ్ అందిస్తున్నట్లు తెలిపారు. వారం క్రితం ప్రారంభమైన 15 రోజుల ప్రత్యేక కౌన్సెలింగ్, చికిత్స కార్యక్రమం ద్వారా వారిలో మార్పు వస్తుందని ఆశాభావం వ్యక్తం చేశారు. నగరంలోని అన్ని పోలీస్ స్టేషన్లలో ఆధునిక డ్రగ్ డిటెక్షన్ కిట్లు అందుబాటులో ఉంచినట్లు పేర్కొన్నారు. రాత్రి వేళల్లో అనుమానాస్పదంగా తిరిగే వ్యక్తులు, ముఖ్యంగా యువతకు తప్పనిసరిగా డ్రగ్ టెస్టులు నిర్వహించాలని క్షేత్రస్థాయి అధికారులకు ఆదేశాలు జారీ చేసినట్లు తెలిపారు. ఈగల్ ఫోర్స్ ప్రతిపాదనల మేరకు రాష్ట్రవ్యాప్తంగా 35 డీ-అడిక్షన్ కేంద్రాల ఏర్పాటు దేశానికి ఆదర్శంగా నిలుస్తోందని అన్నారు. తెలంగాణ ప్రభుత్వ నిర్ణయం చారిత్రాత్మకమని, ఇంత పెద్ద స్థాయిలో డీ-అడిక్షన్ కేంద్రాలు ఏర్పాటు చేసిన రాష్ట్రం దేశంలో లేదని పేర్కొన్నారు. ఈ కేంద్రాల ద్వారా డ్రగ్స్ వ్యసన బాధితులు విముక్తి పొందుతారని ఆశాభావం వ్యక్తం చేశారు. ఒకవైపు వ్యసనపరులను పునరావాసం కల్పిస్తూ, మరోవైపు డ్రగ్స్ విక్రేతలపై కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. నిందితులపై హిస్టరీ షీట్లు తెరిచి చట్టప్రకారం చర్యలు తీసుకుంటామని, మళ్లీ ఇదే కేసుల్లో పట్టుబడితే మరింత కఠిన చర్యలు తప్పవని స్పష్టం చేశారు. డ్రగ్స్ నియంత్రణలో హెచ్-న్యూ విభాగం సమర్థంగా పనిచేస్తోందని పేర్కొంటూ, డ్రగ్స్ మహమ్మారిని నిర్మూలించేందుకు ప్రజలు, స్వచ్ఛంద సంస్థలు పోలీసులకు సహకరించాలని పిలుపునిచ్చారు.గాంధీ ఆసుపత్రి వైద్య బృందం, పోలీస్ విభాగం సమన్వయంతో పనిచేయడం సానుకూల పరిణామమని ఆయన అభిప్రాయపడ్డారు. ఈ కార్యక్రమంలో గాంధీ ఆసుపత్రి సూపరింటెండెంట్ డాక్టర్ ఎన్. వాణి, సైకియాట్రీ విభాగాధిపతి డాక్టర్ సురేష్, ఆర్ఎంవోలు డాక్టర్ శేషాద్రి, డాక్టర్ యుగేందర్, డాక్టర్ సరిత, డిప్యూటీ ఆర్ఎంవో డాక్టర్ రజిని పాల్గొన్నారు. పోలీస్ విభాగం నుంచి సికింద్రాబాద్ డీసీపీ రక్షితా కృష్ణమూర్తి, టాస్క్ ఫోర్స్ డీసీపీ వైభవ్ గైక్వాడ్ రఘునాథ్, అదనపు డీసీపీ అందే శ్రీనివాసరావు తదితరులు హాజరయ్యారు.

# తెలంగాణ ఇచ్చింది బీజేపీ పార్టీ కాదు, సోనియా గాంధీనే

**రామాయంపేట ఏప్రిల్ 19 మహాప్రభ**
డిలిమిటేషన్ బిల్లుపై చర్చ సందర్భంగా బిజెపి ఎంపీ తేజస్వి సూర్య తెలంగాణ ఏర్పాటును ఇండియా పాకిస్తాన్ తో పోల్చడం సిగ్గు చేటూ...
2. “దక్షిణాదిని రాజకీయంగా ఖూనీ చేసి ఉత్తరాది వాడికి బానిసలుగా మార్చాలని చూసిన 131వ రాజ్యాంగ సవరణ బిల్లు లోక్‌సభలో కుక్క చావు చచ్చింది. జనాభాను కంట్రోల్ చేసినందుకు మన సీట్లు తగ్గించి, హిందీ గాళ్ల పెత్తనం పెంచాలనుకున్న నీచమైన కుట్రను ప్రతిపక్ష కాంగ్రెస్ ఇండియా కూటమి 211మంది ఎంపీలు కలిసి పాతరేశారు. రాజ్యాంగ సవరణకు ఉండాల్సిన 2/3 మెజారిటీ లేక 278ఓట్ల దగ్గరే ఆగిపోయి ప్రభుత్వం పరువు బజార్లో పడింది. మన కష్టాన్ని దోచుకుంటూ, మన గొంతు నొక్కాలని చూసే ఏ నా కొడుక్కైనా ఇదే గతి పడుతుందని ఈ ఓటింగ్ నిరూపించింది. ఇది దక్షిణాది ఆత్మగౌరవానికి దక్కిన విజయం, ఆ అహంకారపు ప్లాన్‌కు పడిన గట్టి చెప్పుదెబ్బ. ఇంకోసారి మన జోలికి వస్తే ఎలా ఉంటుందో ఈ ఫలితం ఆ వెధవలకు కళ్లకు కట్టినట్లు చూపించింది. మీ అందరికీ తెలిసినట్లుగానే, భారత జాతీయ కాంగ్రెస్ “మహిళా వ్యతిరేక” పార్టీ అని, పార్లమెంటులో మహిళా రిజర్వేషన్ బిల్లును అడ్డుకుందని బీజేపీ ఒక అసత్య మరియు




దురుద్దేశపూరిత ప్రచారాన్ని సాగిస్తోంది. ఇది భారతదేశ ప్రజలను తప్పుదోవ పట్టించే ఉద్దేశంతో చెప్పబడుతున్న ఒక పచ్చి అబద్ధం. వాస్తవానికి, మహిళా రిజర్వేషన్ బిల్లును పార్లమెంటు 2023లోనే ఏకగ్రీవంగా ఆమోదించింది. ఇప్పుడు లోక్‌సభలో విఫలమైంది ఏమిటంటే---మహిళా రిజర్వేషన్ల ముసుగులో, దేశ వ్యాప్తంగా పార్లమెంటు మరియు రాష్ట్ర శాసన సభల స్థానాల సంఖ్యను పెంచడానికి, నియోజకవర్గాల పునర్విభజన చేపట్టడానికి చేసిన ప్రయత్నమే అయినటువంటి 'రాజ్యాంగ (131వ సవరణ) బిల్లు'. ప్రస్తుతం దేశ వ్యాప్తంగా పార్లమెంటు మరియు శాసన సభలలో ఉన్న స్థానాల సంఖ్య ఆధారంగానే, మహిళా రిజర్వేషన్లను తక్షణమే అమలు చేయాలని కాంగ్రెస్ పార్టీ గట్టిగా డిమాండ్ చేస్తోంది. మహిళా రిజర్వేషన్లను నియోజకవర్గాల పునర్విభజనతో ముడిపెట్టడాన్ని, లోక్‌సభ స్థానాల సంఖ్యను పెంచే ప్రయత్నాలను మేము తీవ్రంగా వ్యతిరేకిస్తున్నాము; ఇటువంటి చర్యలు చిన్న రాష్ట్రాలను తీవ్రమైన ప్రతికూలతలోకి నెట్టివేస్తాయి, అంతేకాక దేశ సమాఖ్య స్వరూపాన్ని దెబ్బతీస్తాయి. ఈ ప్రక్రియను ఉద్దేశపూర్వకంగా ఆలస్యం చేస్తూ, ఈ అంశాన్ని కేవలం ప్రచార సాధనంగా వాడుకుంటూ, బీజేపీ తన చీకటి రాజకీయ ఎజెండాను అమలు చేస్తోందని స్పష్టమవుతోంది. అలాగే పార్లమెంటు మరియు రాష్ట్ర శాసనసభలలో ప్రస్తుతం ఉన్న స్థానాల ఆధారంగానే మహిళా రిజర్వేషన్లను తక్షణమే అమలు చేయాలని ఈ నిజాన్ని భారతదేశ మహిళలకు చేరేలా చూడటానికి, ఈ ప్రచారంలో మనందరి క్రియాశీల భాగస్వామ్యం అత్యంత ఆవశ్యకం. మహిళా సాధికారత, లింగ సమానత్వం, మరియు ప్రజాస్వామ్య అత్యున్నత సంస్థలలో మహిళలకు వారి సముచిత వాటా లభించడం పట్ల కాంగ్రెస్ పార్టీ తన అచంచలమైన నిబద్ధతను పునరుద్ఘాటిస్తుంది.

# మహిళా బిల్ వీగిపోవడం వెనుక వాస్తవాలపై ప్రజా అవగాహన అవసరం

### తెలంగాణ కాంగ్రెస్ పార్టీ ఉపాధ్యక్షుడు,

**కూకట్పల్లి, ఏప్రిల్ 19 (మహా ప్రభ)**
కూకట్పల్లి కాంగ్రెస్ పార్టీ ఇన్‌చార్జ్ బండి రమేష్ మాట్లాడుతూ రాజ్యాంగ 131వ సవరణ బిల్ పార్లమెంట్‌లో వీగిపోవడానికి గల కారణాలను ప్రజలకు వివరించారు.
ప్రధానమంత్రి చేసిన ప్రసంగంలో విపక్షాలపై ఆరోపణలు చేస్తూ అవాస్తవాలు ప్రచారం చేశారని ఆయన విమర్శించారు. మహిళా బిల్లును రాజకీయ ప్రయోజనాల కోసం ఉపయోగిస్తూ ప్రస్తుతం జరుగుతున్న అసెంబ్లీ ఎన్నికల్లో ప్రతిపక్ష పార్టీలను బలహీనపరచాలని ప్రయత్నం జరుగుతోందని అన్నారు. కాంగ్రెస్ పార్టీ డిమాండ్ స్పష్టమని, మహిళా రిజర్వేషన్ బిల్లును నేరుగా పార్లమెంట్‌లో ప్రవేశపెట్టి 543 పార్లమెంట్ స్థానాలకు వెంటనే అమలు చేస్తే ఏకగ్రీవంగా మద్దతు ఇస్తామని తెలిపారు. 2011 జనాభా లెక్కల ఆధారంగా కాకుండా తాజా జనాభా



గణాంకాలను పరిగణనలోకి తీసుకోవాలని కాంగ్రెస్ పార్టీ కోరుతోందని చెప్పారు. మహిళా బిల్ అనే సానుకూల అంశాన్ని ముందుకు తెచ్చి డిలిమిటేషన్ అంశాన్ని వెనుకపెట్టి రాజకీయ ప్రయోజనాలు పొందే ప్రయత్నం జరుగుతోందని విమర్శించారు. ఈ విధానం దక్షిణాది రాష్ట్రాలకు నష్టం కలిగించే అవకాశం ఉందని పేర్కొన్నారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఈ అంశాలపై దేశవ్యాప్తంగా రాజకీయ నాయకులకు అవగాహన కల్పించి జాతీయ స్థాయిలో చర్చకు దారి తీసినట్లు తెలిపారు. కేంద్ర ప్రభుత్వం దక్షిణాది రాష్ట్రాల పట్ల వివక్ష చూపుతోందని, ఈ బిల్ అమలైతే రాష్ట్రాల రాజకీయ ప్రాధాన్యం తగ్గే ప్రమాదం ఉందని అన్నారు. ఈ పరిస్థితిని అడ్డుకున్న కాంగ్రెస్ పార్టీ అగ్ర నాయకత్వానికి మరియు ఇతర ప్రతిపక్ష పార్టీలకు ధన్యవాదాలు తెలిపారు. బీజేపీ నాయకులు మహిళా బిల్లుపై నిజాలను దేశ ప్రజలకు తెలియజేయాలని, అసత్య ప్రచారాన్ని నిలిపివేయాలని డిమాండ్ చేశారు. మహిళల పట్ల నిజమైన చిత్తశుద్ధి ఉంటే 543 స్థానాలకు బిల్లును అమలు చేసి నిరూపించాలని కోరారు. కాంగ్రెస్ పార్టీ ప్రజల సంక్షేమం కోసం మాత్రమే చట్టసవరణలు తీసుకువచ్చిందని, స్వార్థ రాజకీయాల కోసం పార్లమెంట్‌ను ఉపయోగించలేదని స్పష్టం చేశారు.మహిళలకు సమాన అవకాశాలు కల్పించడంలో రాష్ట్ర ప్రభుత్వం ఎప్పుడూ ముందుంటుందని తెలిపారు. కాంగ్రెస్ పార్టీ కేంద్రంలో అధికారంలోకి వచ్చిన వెంటనే మెరుగైన మహిళా బిల్లును తీసుకువస్తామని పేర్కొన్నారు.

# శ్వనాథ్ చెస్ అకాడమీ సమక్షంలో ఉచిత చెస్ కోచింగ్ క్యాంప్

**కరీంనగర్ ఏప్రిల్ 19 (మహా ప్రభ)**
భగత్‌నగర్ మల్లమ్మ మార్కెట్ ప్రక్కన ఉన్న విశ్వనాథ్ చెస్ అకాడమీలో ప్రతి ఆదివారం ఉచిత చెస్ కోచింగ్ క్యాంప్ నిర్వహిస్తున్నట్లు అకాడమీ డైరెక్టర్ అంతగిరి విశ్వనాథ్ ప్రసాద్ తెలిపారు. ఈ కార్యక్రమాన్ని ట్రాఫిక్ సీఐ కుమారస్వామి ప్రారంభించి, చెస్




మేధోశక్తిని పెంపొందించే క్రీడగా అభివర్ణించారు. విద్యార్థులు ఈ అవకాశాన్ని వినియోగించుకోవాలని సూచించారు. అకాడమీ నిర్వాహకులను ఆయన అభినందించారు.క్యాంపులో వివిధ ప్రాంతాల నుండి వచ్చిన సుమారు 30 మంది విద్యార్థులు పాల్గొన్నారు. కార్యక్రమంలో సీనియర్ చెస్ కోచ్ కొప్పర్తి శివయ్య, డి. పూజిత కూడా పాల్గొన్నారు.

# కూకట్‌పల్లిలో వడ్డేపల్లి రాజేశ్వరరావు 'గోల్డెన్ జూబ్లీ' బర్త్ డే వేడుకలు..






## తరలివచ్చిన రాజకీయ ప్రముఖులు!

**కూకట్పల్లి, ఏప్రిల్ 19 (మహాప్రభ)**
కూకట్‌పల్లి నియోజకవర్గంలో రాష్ట్ర బీజేపీ సీనియర్ నాయకుడు వడ్డేపల్లి రాజేశ్వరరావు 50వ జన్మదిన వేడుకలు అత్యంత వైభవంగా, ఉత్సాహభరిత వాతావరణంలో ఘనంగా నిర్వహించబడ్డాయి. కార్యక్రమానికి శేరిలింగంపల్లి ఎమ్మెల్యే అరికెపూడి గాంధీతో పాటు బీజేపీ సీనియర్ నాయకులు నాయినేని సూర్యప్రకాష్ రావు, హర్షణపల్లి సూర్యరావు, మాధవరం కాంతారావు, రవికుమార్ యాదవ్ తదితరులు హాజరై జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు. ప్రజాసేవలో ఎల్లప్పుడూ ముందుండే నాయకుడిగా పేరుపొందిన రాజేశ్వరరావుకు వివిధ వర్గాల ప్రజలు, రాజకీయ నాయకులు, సంఘసేవకులు, అభిమానులు, శ్రేయోభిలాషులు పెద్ద ఎత్తున హాజరై అభినందనలు తెలియజేశారు. పారిశుధ్య కార్మికులు ప్రత్యేకంగా పాల్గొని తమ అభిమానాన్ని వ్యక్తం చేస్తూ ఘనంగా సత్కరించారు. సమాజ సేవలో అట్టడుగు వర్గాల కోసం నిరంతరం కృషి చేస్తున్న నాయకుడిగా ఆయనను కొనియాడారు. బ్రాహ్మణ సంఘాల ప్రతినిధులు, ఇస్కాన్ సంస్థ ప్రతినిధులు కూడా కార్యక్రమానికి హాజరై ఆశీర్వచనాలు అందజేశారు. సమాజంలోని అన్ని వర్గాలను సమానంగా గౌరవించే నాయకుడిగా రాజేశ్వరరావును అభినందించారు. వివిధ రాజకీయ పార్టీల నాయకులు, కార్యకర్తలు, సామాజిక సంస్థల ప్రతినిధులు, యువజన సంఘాల సభ్యులు, మహిళా నాయకులు, వ్యాపారవేత్తలు, విద్యావేత్తలు తదితరులు కార్యక్రమంలో పాల్గొని పుష్పగుచ్ఛాలు అందజేసి శుభాకాంక్షలు తెలిపారు. రాజకీయాలకు అతీతంగా అందరి మనసులను గెలుచుకున్న నాయకుడిగా ప్రశంసలు వెల్లువెత్తాయి. కార్యక్రమంలో కేక్ కట్ చేసి జన్మదిన వేడుకలను జరుపుకున్నారు. అభిమానులు, కార్యకర్తలు భారీగా నినాదాలు చేస్తూ వేడుకలకు మరింత ఉత్సాహాన్ని తీసుకొచ్చారు. పలువురు నాయకులు మాట్లాడుతూ గత ఎన్నో సంవత్సరాలుగా ప్రజల సమస్యల పరిష్కారానికి నిరంతరం కృషి చేస్తూ, సేవా కార్యక్రమాల ద్వారా వేలాది కుటుంబాలకు అండగా నిలుస్తున్న నాయకుడిగా రాజేశ్వరరావును ప్రశంసించారు. పేద ప్రజలకు సహాయం, విద్యార్థులకు ప్రోత్సాహం, వైద్య సహాయం, సామాజిక సేవా కార్యక్రమాల ద్వారా ప్రజల మనసుల్లో ప్రత్యేక స్థానం సంపాదించుకున్నారని పేర్కొన్నారు. ఈ సందర్భంగా రాజేశ్వరరావు మాట్లాడుతూ తనపై ప్రేమాభిమానాలు చూపించి ఆశీర్వదించిన ప్రతి ఒక్కరికీ కృతజ్ఞతలు తెలిపారు. ప్రజాసేవే తన జీవిత లక్ష్యమని, భవిష్యత్తులో కూడా ప్రజల కోసం మరింత కృషి చేస్తానని అన్నారు. కులాలు, మతాలు, పార్టీలకు అతీతంగా అన్ని వర్గాల ప్రజలు ఒకే వేదికపైకి వచ్చి జన్మదిన శుభాకాంక్షలు తెలియజేయడం ఆయనపై ఉన్న ప్రజాభిమానానికి నిదర్శనంగా నిలిచింది. ఈ వేడుకలు కూకట్‌పల్లిలో విశేష ఆకర్షణగా నిలిచాయి.

# ఇంటర్‌లో ప్రతిభ కనబరిచిన విద్యార్థులకు ఘన సన్మానం

### హనుమాన్ నగర్ వెల్ఫేర్ అసోసియేషన్ ఆధ్వర్యంలో ప్రోత్సాహక కార్యక్రమం






**కూకట్పల్లి, ఏప్రిల్ 19 (మహా ప్రభ)**
శేరిలింగంపల్లి నియోజకవర్గంలో ని కూకట్పల్లి డివిజన్, హనుమాన్ నగర్ వెల్ఫేర్ అసోసియేషన్ ఆధ్వర్యంలో ఇంటర్మీడియట్ పరీక్షల్లో అత్యుత్తమ ప్రతిభ కనబరిచిన విద్యార్థులకు ప్రోత్సాహక కార్యక్రమం ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో పాల్గొన్న ప్రజాప్రతినిధులు మరియు సంఘ సభ్యులు ప్రతిభావంతులైన విద్యార్థులను సన్మానించి, వారికి షీల్డ్‌లను బహుకరించారు. ఈ సందర్భంగా విద్యార్థులకు భవిష్యత్తులో ఉన్నత లక్ష్యాలను సాధించాలని ఆకాంక్షిస్తూ శుభాకాంక్షలు తెలియజేశారు. కృషి, పట్టుదలతో విద్యార్థులు మరింత ఉన్నత స్థానాలను అధిరోహించాలని పలువురు అభిప్రాయపడ్డారు. ఈ కార్యక్రమంలో కూకట్పల్లి డివిజన్ కార్పొరేటర్ జూపల్లి సత్యనారాయణ, హనుమాన్ నగర్ వెల్ఫేర్ అసోసియేషన్ అధ్యక్షుడు మల్లేశ్ యాదవ్, జనరల్ సెక్రటరీ వెంకటేష్ యాదవ్, కోశాధికారి వీరేశ్ యాదవ్, షేక్ నజీరుద్దీన్, కాలనీ పెద్దలు, విద్యార్థుల తల్లిదండ్రులు మరియు స్థానిక ప్రజలు పాల్గొన్నారు.

# పోతురాజు సత్తయ్య 3వ వర్ధంతి సందర్భంగా జ్ఞానమాల కమిటీ ఘన నివాళులు




**కూకట్పల్లి, ఏప్రిల్ 19 (మహ ప్రభ)**
ఈ సందర్భంగా జ్ఞానమాల కన్వీనర్ సింగూరు పాండు మాట్లాడుతూ, అంబేద్కర్ పార్క్-- విజ్ఞాన కేంద్రం నిర్మాణ సమయంలో పోతురాజు సత్తయ్య అందించిన సహకారం, సూచనలు మరియు ఆర్థిక సహాయం మరువలేనివని తెలిపారు. నిత్య జ్ఞానమాల కార్యక్రమంలో ప్రతిరోజూ ముందువరసలో పాల్గొనే ఆయన సేవలు అందరికీ ఆదర్శంగా నిలిచాయని పేర్కొన్నారు. ఆయన లేని లోటు కుటుంబ సభ్యులకు మాత్రమే కాకుండా జ్ఞానమాల కమిటీ సభ్యులందరికీ తీరనిదని అన్నారు. ఈ కార్యక్రమంలో జీహెచ్ఎంసీ ఏ ఈ రేణుకుమార్, జ్ఞానమాల నిర్వహణ కమిటీ సభ్యులు బేగారి నర్సింహా, పసులది రాములు, మద్దెల గిరి, ఇమ్రాన్ తదితరులు పాల్గొని నివాళులు అర్పించారు.

# MA సమీ మృతి బాధాకరం

### బిఆర్ఎస్ పార్టీ నల్గొండ జిల్లా అధ్యక్షులు దేవరకొండ మాజీ శాసనసభ్యులు రమావత్ రవీంద్ర కుమార్



**దేవరకొండ ఏప్రిల్ 19( మహాప్రభ )**
దేవరకొండ పట్టణానికి చెందిన హీూ సమీ మృతి బాధాకరం అని బిఆర్ఎస్ పార్టీ నల్గొండ జిల్లా అధ్యక్షులు దేవరకొండ మాజీ శాసనసభ్యులు రమావత్ రవీంద్ర కుమార్ అన్నారు. దేవరకొండ పట్టణంలో సమీ మృత దేహానికి నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.....సమీ కుటుంబ సభ్యులను పరామర్శించి, వారికి ప్రగాఢ సానుభూతిని తెలియజేశారు. వారి ఆత్మకు శాంతి చేకూర్చాలని ఆయన ప్రార్థించారు. ఆయన వెంట బిఆర్ఎస్ పార్టీ నాయకులు బొడ్డు గోపాల్ గౌడ్, జనీబాబ, తౌఫిక్ ఖాద్రీ, పగిడిమర్రి సతీష్ తదితరులు ఉన్నారు.

# బొందయ్య కుటుంబానికి ఆర్థిక సహాయం



**దేవరకొండ ఏప్రిల్ 19( మహాప్రభ)**
చింతకుంట్ల గ్రామానికి చెందిన ఇరిగి బొందయ్య గత శనివారం మరణించారు ... ఆయన మృతికి ప్రగాఢ సంతాపం తెలిపి, బొందయ్య కొడుకు అయిన ఇరిగి నాగేష్ గారికి 30,000/- శ్రీనివాస్ రెడ్డి మరియు దూదిపాల వేణుధర్ రెడ్డి ఆర్థిక సహాయం చేసి భరోసా కల్పించడం జరిగింది.. బొందయ్య తన చివరి శ్వాస వరకు ట్రాక్టర్ డ్రైవర్ వృత్తిని జీవనాధారంగా చేసుకొని కుటుంబం కోసం పాటు పడ్డారని డాక్టర్ వేణుధర్ రెడ్డి గుర్తు చేసుకున్నారు ... వారి కుటుంబానికి ఎల్లప్పుడూ అండగా ఉంటానని హామీ ఇచ్చారు.. కార్యక్రమంలో గ్రామ ఉపసర్పంచ్ దాసరి బాలకృష్ణ, వార్డు మెంబర్ కలగోని రమేష్, శవ్వ మదార్,ఎదుళ్ళ ఎల్లయ్య, ఎదుళ్ళ కృష్ణయ్య, ఎదుళ్ళ యేసయ్య, ఎదుళ్ళ గోవింద్, పంది నాగేష్, ఎదుళ్ళ బుచ్చయ్య పలువురు గ్రామ పెద్దలు పాల్గొన్నారు.

# రామాయంపేటలో రాళ్ల వర్షం బీభత్సం

**రామాయంపేట ఏప్రిల్ 19 మహాప్రభ**
ఈరోజు రామాయంపేటలో భారీగా రాళ్ల వర్షం కురిసినది దీనితో పంటలు దెబ్బతిన్నాయి దీంతో రామాయంపేటలో ప్రధాన దారి గుండా వెళ్లే మార్గంలో మురికి నీరు రోడ్డుపై చేరడంతో ప్రజలు రోడ్డుపై వెళ్లలేని పరిస్థితి నెలకొన్నది ఈ వర్షంతో భారీనష్టం జరిగే అవకాశం ఉన్నది కావున అధికారులు స్పందించి వెంటనే డ్రైనేజీలు మరియు రోడ్లపై నీరు చేరకుండా తగిన జాగ్రత్తలు తీసుకోవాలని ప్రజలు కోరుకుంటున్నారు.





# శివంపేటలో ఉచిత వైద్య శిబిరం నిర్వహణ




**శివంపేట, ఏప్రిల్ 19(మహాప్రభ):**
మెడిసిటీ హాస్పిటల్, ఘనపూర్ (మేడ్చల్) ఆధ్వర్యంలో శివంపేట గ్రామంలో ఉచిత వైద్య శిబిరం నిర్వహించనున్నట్లు నిర్వాహకులు తెలిపారు. ఈ శిబిరం గ్రామ సర్పంచ్ రాజీపేట వెంకటేష్, ఉపసర్పంచ్ ఈసుగారి మల్లేష్ మరియు వార్డు సభ్యుల సహకారంతో ఏప్రిల్ 20వ తేదీ సోమవారం గ్రామపంచాయతీ కార్యాలయం వద్ద ఉదయం 10 గంటల నుండి మధ్యాహ్నం 2 గంటల వరకు కొనసాగనుంది. ఈ శిబిరంలో బీపీ, షుగర్ పరీక్షలతో పాటు కంటి, చెవి, ముక్కు, గొంతు సంబంధిత పరీక్షలు నిర్వహించనున్నారు. అలాగే థైరాయిడ్ సమస్యలు, గర్భసంచి సంబంధిత వ్యాధులు, చర్మ సమస్యలు, మోకాళ్ల నొప్పులు, నడుము నొప్పులు, గుండె, ఊపిరితిత్తుల, నరాలు, మూత్రపిండాల సంబంధిత వ్యాధులకు వైద్యులు పరీక్షలు చేసి సూచనలు అందించనున్నారు. అదనంగా, గడ్డలు, కణతులు, వరిబీజం, బీజకుట్టు వంటి సమస్యలపై కూడా ప్రత్యేక పరీక్షలు నిర్వహించబడతాయని తెలిపారు. ప్రమాదాల్లో శస్త్రచికిత్సలు చేయించుకున్న వారికి సంబంధించిన సమస్యలు సహా అన్ని రకాల వ్యాధులకు సలహాలు ఇవ్వబడతాయని చెప్పారు. రోగులకు అవసరమైన మందులు ఉచితంగా పంపిణీ చేయనున్నారు. ఆరోగ్యశ్రీ పథకంలో వచ్చే వ్యాధులకు హాస్పిటల్‌కు తరలించి చికిత్స అందించనున్నట్లు నిర్వాహకులు వెల్లడించారు. శిబిరానికి హాజరయ్యే వారు ఆధార్ కార్డు, ఫోన్ నెంబర్ తీసుకురావాలని సూచించారు. శివంపేట గ్రామ ప్రజలు ఈ ఉచిత వైద్య శిబిరాన్ని సద్వినియోగం చేసుకోవాలని నిర్వాహకులు కోరారు.

# పవన్ కళ్యాణ్ త్వరగా కోలుకోవాలని జనసేన శ్రేణుల ప్రత్యేక పూజలు.



**ఎల్ బి నగర్ -19 ఏప్రిల్ (మహాప్రభ)**
జనసేన పార్టీ అధినేత పవన్ కళ్యాణ్ త్వరగా కోలుకుని మరింత ఉత్సాహంతో ప్రజాసేవలో ముందుకు సాగాలని ఆకాంక్షిస్తూ, ఎల్‌బి నగర్ నియోజకవర్గంలో ప్రత్యేక పూజలు నిర్వహించబడ్డాయి. లింగోజిగూడా డివిజన్ జనసేన నాయకులు ఆధ్వర్యంలో కర్మాన్ ఘాట్ ఆంజనేయ స్వామి దేవాలయంలో భక్తిశ్రద్ధలతో ఈ పూజ కార్యక్రమం జరిగింది. ఈ కార్యక్రమాన్ని సంతోష్ నాయక్ నిర్వహించారు. ఈ పూజల్లో సోడిశెట్టి శివ నాగేశ్వరరావు, పాడిపల్లి రాంబాబు, నాగోల్ సురేందర్, బంజారా కాలనీ బాలాజీ నాయక్ తదితరులు పాల్గొన్నారు. అలాగే జనసైనికులు, వీర మహిళలు, నియోజకవర్గ నాయకులు, కార్యకర్తలు పెద్ద సంఖ్యలో హాజరై తమ మద్దతు తెలియజేశారు.

# హిందూ సమ్మేళనం ఘనంగా నిర్వహణ కొత్తపేట్‌లో ఐక్యతకు పిలుపు.






**కొత్తపేట -19 ఏప్రిల్ (మహాప్రభ)**
కొత్తపేట్ ఓల్డ్ విలేజ్‌లోని అర్బన్ ప్రైమరీ హెల్త్ కేర్ సెంటర్ సమీపంలో నిర్వహించిన హిందూ సమ్మేళనం కార్యక్రమం ఘనంగా జరిగింది. ఈ కార్యక్రమానికి కొత్తపేట్ డివిజన్ మాజీ కార్పొరేటర్ నాయకోటి పవన్ కుమార్ హాజరయ్యారు. ఈ సందర్భంగా ముఖ్య అతిథులుగా విచ్చేసిన వక్తలు మాట్లాడుతూ, హిందూ సమాజ ఐక్యత ఎంతో ముఖ్యమని, మన సంస్కృతి మరియు సంప్రదాయాలను కాపాడుకోవడం ప్రతి ఒక్కరి బాధ్యత అని తెలిపారు. సమాజంలో ఐకమత్యం, సౌభ్రాతృత్వం పెంపొందించేందుకు ప్రతి ఒక్కరూ కృషి చేయాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమానికి సంఘ్ పరివాహకులు, కర సేవకులు, భక్తులు, యువకులు, స్థానిక నాయకులు మరియు పెద్ద సంఖ్యలో ప్రజలు హాజరై కార్యక్రమాన్ని విజయవంతం చేశారు.

# గ్రామంలో మంచినీటి సమస్య తీర్చేందుకు నూతన బోర్వెల్ త్రవ్వకం ప్రారంభం



**శివంపేట ఏప్రిల్ 19 (మహాప్రభ):**
శివంపేట మండలంలోని పిల్లుట్ల గ్రామంలోఎండల తీవ్రత కారణంగా నీటి సమస్య తీవ్రమైంది. ఈ సమస్యను శాశ్వతంగా పరిష్కరించేందుకు గ్రామ పంచాయతీ ఆధ్వర్యంలో కొత్త బోర్‌వెల్ త్రవ్వక పనులు ప్రారంభించారు. సర్పంచ్ బుర్ర మురళి గౌడ్, పాలకవర్గ సభ్యుల సహకారంతో ఆదివారం గ్రామంలో నూతన బోర్‌వెల్ ను వేయించారు. ఈ కార్యక్రమంలో మాజీ సర్పంచ్ నర్సింహారెడ్డి, కాంగ్రెస్ గ్రామ అధ్యక్షుడు రాఘవరెడ్డి, ఉప సర్పంచ్ స్వామి తదితరులు పాల్గొన్నారు. తాగునీటి ఇబ్బందులు తీరేలా చర్యలు తీసుకున్నందుకు ప్రజలు సంతోషం వ్యక్తం చేస్తున్నారు.

## శ్రీ బాలాజీ బాబులాల్ డ్రై ఫ్రూట్స్ కిరాణా స్టోర్స్ ప్రారంభోత్సవం ఘనంగా నిర్వహణ.





**కొత్తపేట -19 ఏప్రిల్ ( మహాప్రభ)**
కొత్తపేట డివిజన్ పరిధిలోని మోహన్ నగర్ చౌరస్తాలో నూతనంగా ప్రారంభమైన శ్రీ బాలాజీ బాబులాల్ డ్రై ఫ్రూట్స్ కిరాణా స్టోర్స్ ప్రారంభోత్సవ కార్యక్రమం ఘనంగా జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా కొత్తపేట డివిజన్ మాజీ కార్పొరేటర్ నాయకోటి పవన్ కుమార్ హాజరయ్యారు. ఈ సందర్భంగా ఆయన దుకాణాన్ని ప్రారంభించి యజమానులకు శుభాకాంక్షలు తెలియజేశారు. వ్యాపారం అభివృద్ధి చెందుతూ స్థానిక ప్రజలకు నాణ్యమైన సరుకులు అందించాలని ఆకాంక్షించారు. కార్యక్రమానికి హాజరైన స్థానిక ప్రజలు, వ్యాపార వర్గాలు పెద్ద సంఖ్యలో పాల్గొని ఉత్సాహంగా విజయవంతం చేశారు. ఈ కార్యక్రమంలో బీజేపీ నాయకులు వగ్గుల సుందర్ నారాయణ , కొత్త తిరుమల , వెంకట్ రెడ్డి , వీరా రెడ్డి , ఆనంద్ తదితరులు పాల్గొన్నారు.

## చలివేంద్రానికి ఎస్పీఆర్ పాఠశాల 100 కేజీల పెరుగు పంపిణీ



**దేవరకొండ 19 ఏప్రిల్ (మహాప్రభ)**
నియోజకవర్గంలోని కొండమల్లేపల్లిలో కేఎంపి హెల్పింగ్ హాండ్స్ ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న చలివేంద్రానికి ఆదివారం కొండమల్లేపల్లి ఎస్పీఆర్ పాఠశాల (శ్రీ వెంకటేశ్వర కళాశాల) నిర్వాహకులు 100 కేజీల పెరుగు అందించారు. ఈ సందర్భంగా చలివేంద్రంలో సుమారు 2000 మందికి పైగా పాదాచారులు, ప్రజలకు అందజేయడం జరిగింది. ఈ సందర్భంగా పాఠశాల డైరెక్టర్ వరప్రసాద్ మాట్లాడుతూ వేసవికాలంలో ప్రజల దాహార్తిని తీర్చేందుకు చలివేంద్రం ఏర్పాటు చేసి ప్రతిరోజు మజ్జిగ పంపిణీ చేయడం అభినందనీయమన్నారు. ఇటువంటి సేవా కార్యక్రమాలకు తమ వంతు సహాయ సహకారాలు ఎల్లవేళలా ఉంటాయన్నారు. ఈ సందర్భంగా పాఠశాల నిర్వాహకులు మజ్జిగ పంపిణీ చేశారు. కేఎంపి హెల్పింగ్ హాండ్స్ నిర్వాహకులు ఎస్పీఆర్ పాఠశాల నిర్వాహకులను ఘనంగా సన్మానించి అభినందించారు. ప్రతిరోజు మజ్జిగ పంపిణీ కార్యక్రమం ఉండడంతో సహృదయులైన దాతలు ముందుకు వచ్చి సహకరించాలని చలివేంద్ర నిర్వాహకులు కోరారు. ఈ కార్యక్రమంలో వెంకన్న, సునీత రెడ్డి, విప్లవ రెడ్డి, వెంకట్ రెడ్డి, నరేష్, కెఎంపీ హెల్పింగ్ హాండ్స్ నిర్వాహకులు ఏరుకొండ రాము, కూన భానుచందర్ తదితరులు పాల్గొన్నారు.

## మెదక్ జిల్లా వ్యాప్తంగా యతిన్ ట్రస్ట్ సేవలను విస్తరించేందుకు కృషి

-యతిన్ ట్రస్ట్ వ్యవస్థాపకుడు మెగావత్ రవి



**శివంపేట, ఏప్రిల్ 19(మహాప్రభ):**
ఆదివారం మెదక్ జిల్లాలోని అంసాన్ పల్లి లోని వసురామ్ గిరిజన తండాలో యతిన్ ట్రస్ట్ ఆధ్వర్యంలో మెగా హెల్త్ క్యాంపు నిర్వహించారు. ఈ సందర్భంగా మెగావత్ రవి మీడియాతో మాట్లాడారు. గ్రామీణ ప్రాంతాల్లో ఉండే ప్రజలు ఎదుర్కొంటున్న సమస్యలు కొద్దిగా నైనా వారి కష్టాలను తీర్చేందుకు నా యొక్క యతిన్ ట్రస్ట్ సేవలను మరుముల గ్రామ ప్రజలకు అందే విధంగా ఈ సేవా కార్యక్రమం చేస్తున్నానన్నారు. గత మూడు సంవత్సరాల నుండి తన సొంత ఖర్చులతో ఈ హెల్త్ క్యాంపులు నిర్వహిస్తున్నానన్నారు. ఈ హెల్త్ క్యాంపులో పాల్గొన్న ప్రజలకు అవసరమైన టెస్టుల నిర్వహించి వారి అవసరం మేరకు మందులను ఫ్రీగా అందిస్తున్నాం అన్నారు. అనుభవజ్ఞులైన వైద్యులచే వైద్య పరీక్షలు చేయించి వారికి అవసరమైన మందులు శాస్త్ర చికిత్సలు అవసరమైన వారికి నా వంతు సహాయం చేస్తున్నానని తెలిపారు. ఆదివారం నిర్వహించిన ఈ క్యాంపులో సుమారు 300 మందికి పైగా ఉచిత మందులను పంపిణీ చేశామన్నారు. ప్రతి ఆదివారం జిల్లాలో మరుమల ప్రాంతాలలో ఈ హెల్త్ క్యాంపులో నిర్వహించడం జరుగుతుందని మెగాపత్ రవి అన్నారు. ఈ కార్యక్రమంలో మల్లికార్జున్, దిలీప్, చంద్రశేఖర్, శ్రీనివాస్ , నందిని, మౌనిక, ప్రసాద్, వైద్యులు అశ్రప్, శివరాం, తై సీన్, తోపాటు గణేష్, రమేష్ శ్రీకాంత్ గ్రామ ప్రజలు పాల్గొన్నారు.

## పవన్ కళ్యాణ్ ఆరోగ్యం కోలుకోవాలని కర్మన్ఘాట్ హనుమాన్ దేవాలయంలో ప్రత్యేక పూజలు.




**నాగోల్ -19 ఏప్రిల్ (మహాప్రభ)**
ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ఉపముఖ్యమంత్రి వర్యులు పవన్ కళ్యాణ్ అస్వస్థతకు గురవడం బాధాకరం. చికిత్స అనంతరం విశ్రాంతి తీసుకుంటున్న ఆయన త్వరగా కోలుకోవాలని కోరుకుంటూ ఈరోజు ఆదివారం ఉదయం కర్మన్ఘాట్ హనుమాన్ దేవాలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించబడినవి. సోడిశెట్టి శివ నాగేశ్వరావు ఆధ్వర్యంలో ముడుపు కట్టి అర్చనలు, ఇతర పూజలు నిర్వహించి ఆయనకు ఆయురారోగ్యాలు కలగాలని భక్తిశ్రద్ధలతో ప్రార్థించారు. ఈ సందర్భంగా ఆయన త్వరలోనే సంపూర్ణ ఆరోగ్యంతో కోలుకొని ప్రజాసేవలో మరింత చురుకుగా పాల్గొనాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో నియోజకవర్గ జనసేన నాయకులు సోడిశెట్టి శివ నాగేశ్వరావు , పైడిపల్లి రాంబాబు , కరుణాకర్ రెడ్డి , నాగబాబు , కనకరాజు , సురేందర్ నాగోల్ , మనోజ్ , పరమేష్ , బాలకృష్ణ , చైతన్య నాయుడు , అరవింద్ , నాగరాజు , సంతోష్ నాయక్ , బాలాజీ నాయక్ , సుంకర సురేంద్ర , సత్యనారాయణ మూర్తి , దేవేందర్ , కిన్నెర బద్రీనాథ్ , ఫ్లోరా శ్రీనివాస్ , ఆర్ మహేష్ , తాతాజీ , కే అనిల్ కుమార్ , బి అనిల్ , సబిర , పద్మావతి మరియు ఇతర నాయకులు, కార్యకర్తలు, వీర మహిళలు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

## మెదక్ లో ఘనంగా మహాకరుణ అహింసా సద్భావన ర్యాలీ




**మెదక్ జిల్లా 19ఏప్రిల్( మహాప్రభ )**
మెదక్ జిల్లా కేంద్రంలోని ఆదివారం రోజు బ్రహ్మర్షి పత్రీజీ దివ్యాసీశులతో పిఎంసి ర్యాలీనీ సాయి బాలాజీ గార్డెన్స్ లో ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా కార్యక్రమానికి హాజరైన పిఎం సి ధ్యాన గద్దర్ మాట్లాడుతూ జంతు వధ అన్నది మానవాళి యొక్క మహాపాపమని, జంతు మాంస భక్షణ అన్నదే సకల రోగాలకు మూలమన్నారు. సాధు అనే పద ప్రయోగంలోనే మృదుత్వం, శాంతి ఉన్నాయని ఉద్ఘాటించారు. కేవలం. అహింసా మార్గం ద్వారానే ఈప్రపంచం శాంతి యుత్త మవుతుందన్నారు. కార్యక్రమానికి హాజరైన మెదక్ మున్సిపల్ 10వ వార్డు కౌన్సిలర్ ఎండీ. షమియుద్దీన్ మాట్లాడుతూ ఈరోజు నుండి నేను పూర్తిగా శాఖహారీగా మారుతున్నట్లు ప్రకటించారు. అనంతరం ఆయనను శాలువా, పూల మాలలతో ఘనంగా సన్మానించారు. ఈకార్యక్రమంలో పిఎంసి కి చెందిన చౌదరి శోభారాణి, సంగారెడ్డి జిల్లా పిరమిడ్ మాస్టర్ సంగమేశ్వర, బొమ్మ బాలేశం, కోలాచల ప్రవీణ్ కుమార్, పొడిచన్ పల్లి మాస్టర్ అనసూయమ్మ, రామ్మోహన్, సంతోష్ కుమార్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## మెండె & జక్కుల వారి నిశ్చితార్థ వేడుకలో పాల్గొన్న బిఆర్ఎస్ పార్టీ నాయకులు ఉలుపాల శేఖర్ రెడ్డి



**దేవరకొండ 19ఏప్రిల్ (మహాప్రభ**
నియోజకవర్గంలోని చింతపల్లి మండలం తీదేడు గ్రామానికి చెందిన జక్కుల యాదమ్మ కీ"శే" పర్వతాలు యాదవ్ గారి కుమార్తె అనిత, మెండె యాదమ్మ మల్లయ్య గారి కుమారుడు ఆంజనేయులు గార్ల నిశ్చితార్థ వేడుకలో బిఆర్ఎస్ పార్టీ నాయకులు ఉలుపాల శేఖర్ రెడ్డి హాజరై కాబోయే నూతన వధూవరులను ఆశీర్వదించారు. ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ పార్టీ నాయకులు మద్రు రామారావు, ఉలుపాల పురుషోత్తం రెడ్డి, సిమర్ల శ్రీను యాదవ్, శివర్ల పర్వతాలు యాదవ్, బొడ్డు యాదగిరి, మెరిక శంకరయ్య, దాసరి ముత్తయ్య, మెండె మల్లయ్య, మెండె రాములు, మెండె యాదయ్య, రాశిక పరమేష్, తదితరులు పాల్గొన్నారు.

## అల్లీపూర్ విద్యార్థుల సత్తా

### కరాటే పోటీల్లో మెరిసిన ప్రతిభ



**శివపేట ఏప్రిల్ 19 (మహాప్రభ):**
శివంపేట మండలం అల్లీపూర్ ప్రభుత్వ ప్రాథమికోన్నత పాఠశాల (MPUPS) విద్యార్థులు కరాటే పోటీల్లో విశేష ప్రతిభ కనబరిచి గ్రామానికి గౌరవం తీసుకువచ్చారు. హైదరాబాద్ బొల్లారం లో నిర్వహించిన ఈ పోటీల్లో పాల్గొన్న విద్యార్థులు అద్భుత ప్రదర్శనతో పలు విభాగాల్లో విజయాలు సాధించారు. పోటీల్లో ఇతర పాఠశాలల విద్యార్థులతో సమానంగా ధైర్యంగా పోరాడి తమ ప్రతిభను చాటారు. విజేతలకు సర్టిఫికెట్లు ప్రదానం చేయగా, ఉపాధ్యాయులు, తల్లిదండ్రులు హర్షం వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా ఉపాధ్యాయులు మాట్లాడుతూ, ఇలాంటి క్రీడా పోటీలు గ్రామీణ విద్యార్థుల్లో ఆత్మవిశ్వాసాన్ని పెంపొందిస్తాయని తెలిపారు. అల్లీపూర్ విద్యార్థుల విజయంపై గ్రామస్థులు అభినందనలు వెల్లువెత్తుతున్నాయి.

# కొండమల్లేపల్లిలో భారీ ఆర్థిక మోసం

-నిర్వాహకుడి మృతితో రోడ్డున పడ్డ బాధితులు



**దేవరకొండ ఏప్రిల్ ( మహాప్రభ )**
నియోజకవర్గంలోని కొండమల్లేపల్లి పట్టణంలో పెను సంచలనం రేకెత్తించిన భారీ ఆర్థిక మోసం వెలుగులోకి వచ్చింది. అధిక వడ్డీ ఆశచూపి దాదాపు రూ. 28 కోట్ల మేర నగదు వసూలు చేసిన ప్రధాన వ్యక్తి ఆకస్మికంగా మరణించడంతో, వందలాది మంది బాధితులు దిక్కుతోచని స్థితిలో పడిపోయారు. పట్టణంలో ఇస్త్రరాకుల వ్యాపారం (చిన్న తరహా పరిశ్రమ) నిర్వహిస్తున్న వరికుప్పల శేఖర్ అనే వ్యక్తి, గత కొంతకాలంగా స్థానికులను లక్ష్యంగా చేసుకుని నగదు వసూళ్లకు పాల్పడ్డారు. నెలకు భారీ మొత్తంలో వడ్డీ ఇస్తానని నమ్మించడంతో, సామాన్య ప్రజల నుండి వ్యాపారుల వరకు తమ కష్టార్జితాన్ని ఆయన వద్ద డిపాజిట్ చేశారు. ప్రాథమిక అంచనాల ప్రకారం, ఈ వసూళ్ల మొత్తం రూ. 28 కోట్లకు పైగానే ఉంటుందని తెలుస్తోంది. వ్యాపార నిమిత్తం బెంగళూరు వెళ్లిన శేఖర్, రెండు రోజుల క్రితం అక్కడ గుండెపోటుతో హఠాత్తుగా మరణించారు. శేఖర్ మృతదేహాన్ని ఈరోజు కొండమల్లేపల్లికి తీసుకురావడంతో విషయం దావనం వ్యాపించింది. తమ సొమ్ము తిరిగి రాదన్న భయంతో బాధితులు పెద్ద సంఖ్యలో శేఖర్ నివాసానికి చేరుకున్నారు. మేము కష్టపడి దాచుకున్న ప్రతి పైసా ఆయనకు నమ్మి ఇచ్చాం, ఇప్పుడు మా పరిస్థితి ఏంటి?" అని బాధితులు కన్నీరుమున్నీరవుతున్నారు. శేఖర్ ఇంటి వద్ద బాధితులు ఆందోళనకు దిగడంతో అక్కడ తీవ్ర ఉద్రిక్తత నెలకొంది. తమకు న్యాయం చేయాలని, ప్రభుత్వం మరియు ఉన్నతాధికారులు తక్షణమే జోక్యం చేసుకుని శేఖర్ ఆస్తులను జప్తు చేసి, తమ డబ్బులు తిరిగి ఇప్పించాలని బాధితులు డిమాండ్ చేస్తున్నారు. సమాచారం అందుకున్న పోలీసులు సంఘటనా స్థలానికి చేరుకుని పరిస్థితిని సమీక్షిస్తున్నారు. ఎటువంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా భద్రతను కట్టుదిట్టం చేశారు.

## జగిత్యాల గడ్డపై నేడు కేసీఆర్ గర్జన!

-చలో జగిత్యాల.. నేడు కేసీఆర్ ప్రజా ఆశీర్వాద సభను విజయవంతం చేయండి




**మహబూబాబాద్ జిల్లా తొర్రూర్, ఏప్రిల్ 19, (మహా ప్రభ)**
ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డికి తెలంగాణ ప్రజలకు ఇచ్చిన హామీలను అమలు చేయడంలో బాధ్యత కన్నా - భారత రాష్ట్ర సమితి పార్టీ అంటేనే భయం ఎక్కువ గా ఉంది..... అందుకనేమో ముఖ్యమంత్రి సిద్దిపేట వచ్చే ముందు భయం తో "రైతు భరోసా" ప్రకటించారు... రేపు జరుగబోయే జగిత్యాల సభ ముందు "రైతు భరోసా" ప్రకటించారు ..... ఇది రైతు భరోసా ప్రభుత్వం కాదు తెలంగాణ ప్రజలకు ఏ భరోసాను , నమ్మకాన్ని ఇవ్వని ప్రభుత్వం.... అందుకే ఈ ప్రభుత్వం కి రైతుల పట్ల ప్రేమ లేదు - రాష్ట్ర ప్రజల పట్ల భాధ్యత లేదు...
కానీ! బీఆర్ఎస్ అంటే భయం కేసీఆర్ సభలు పెడితే వెన్నులో వణుకు.... ఇది భాద్యతో నడుపుతున్న ప్రభుత్వం కాదు - దీ=ూ పార్టీ భయంతో నడుస్తున్న ప్రభుత్వం!!
భాద్యత లేని ప్రభుత్వం కి ప్రజలే బుద్ధి చెబుతారు !
జై తెలంగాణ! జై కేసీఆర్!! జై ఎర్రబెల్లి దయన్న!!!
మీ...
టి.మధువన్ బిఆర్ఎస్ పార్టీ సోషల్ మీడియా కో ఆర్డినేటర్ పాలకుర్తి నియోజకవర్గం

## రుస్తుంపేటలో ఫిల్టర్ వాటర్ ప్లాంట్ ప్రారంభం




**నర్సాపూర్ ఏప్రిల్ 19 (మహాప్రభ):**
నర్సాపూర్ మండలం రుస్తుంపేట గ్రామంలో ఫిల్టర్ వాటర్ ప్లాంట్‌ను ఎమ్మెల్యే సునీతా లక్ష్మారెడ్డి ప్రారంభించారు. గ్రామ ప్రజలకు స్వచ్ఛమైన తాగునీరు అందించాలనే లక్ష్యంతో ఈ ప్లాంట్‌ను ఏర్పాటు చేశారు. జర్మనీ కి చెందిన మాన్యులు పాత్, సుకుమార్ రెడ్డి సహకారంతో ప్లాంట్ నిర్మాణం జరిగింది. గ్రామ సర్పంచ్ వర్మ సుదీప్ ఆధ్వర్యంలో ఈ కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ గ్రామాల్లో శుద్ధి చేసిన తాగునీటి అందుబాటు ఆరోగ్యానికి ఎంతో ముఖ్యమని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో ప్రజాప్రతినిధులు, గ్రామ పెద్దలు, స్థానికులు పాల్గొన్నారు. ప్లాంట్ ప్రారంభంతో గ్రామంలో నీటి సమస్య కొంతవరకు పరిష్కారం అవుతుందని గ్రామస్తులు హర్షం వ్యక్తం

# బిజినెస్

## యమహా సరికొత్త బైకు



**న్యూఢిల్లీ,**

ప్రముఖ ద్విచక్ర వాహన సంస్థ యమహా మోటర్ మరో స్కూటర్‌ను దేశీయ మార్కెట్‌కు పరిచయం చేసింది. ఫాస్కినో 125 ఎఫ్ఐ హైబ్రిడ్ మాడల్ ప్రారంభ ధర రూ.76,500గా నిర్ణయించింది. డిస్క్ బ్రేక్ కలిగిన మాడల్ ధర రూ.88 వేలు కాగా, టాపెండ్ మాడల్ రూ.95,200. ఇప్పటికే ఇలాంటి స్కూటర్లు దేశవ్యాప్తంగా 15 లక్షలకు పైగా ఉన్నాయి.తాజాగా విడుదల చేసిన ఈ మాడల్‌ను మరింత ఆధునీకరించి, టెక్నాలజీ పరంగా భారీ మార్పులు చేసినట్టు కంపెనీ వర్గాలు వెల్లడించాయి. 125 సీసీ ఇంజిన్‌తో తయారైన ఈ స్కూటర్ ఎయిర్-కూల్డ్, సైలెంట్-స్టార్ టెక్నాలజీతో తీర్చిదిద్దింది. 2015లో 110 సీసీ సామర్థ్యం కలిగిన ఇంజిన్‌తో ప్రవేశపెట్టిన సంస్థ..ఆ తర్వాతి క్రమంలో దీనిని 125 సీసీకి పెంచింది. యమహా తన తొలి హైబ్రిడ్ స్కూటర్‌ను 2021లోనే ప్రవేశపెట్టింది.

## హైదరాబాద్‌లో తులం ధర ఎంతంటే..

బంగారం ధరలకు యుద్ధం సెగ గట్టిగానే తాకే అవకాశాలు కనిపిస్తున్నాయి. ప్రస్తుతం నిలకడగా ఉన్న ధరలు భవిష్యత్తులో తీవ్ర ఊగిసలాట భౌగోళిక రాజకీయ ఉద్రిక్తతలు, ప్రపంచ వృద్ధిలో మందగమనం, మారుతున్న ద్రవ్య విధాన అంచనాల నేపథ్యంలో 2026లో బులియన్ మార్కెట్లో అస్థిరంగానే ఉన్నాయని నిపుణులు వెల్లడిస్తున్నారు.ఏప్రిల్ 19వ తేదీన ఆదివారం సమాచారం ప్రకారం, దేశవ్యాప్తంగా అక్షయ తృతీయ వేడుకల నేపథ్యంలో బంగారం, వెండి ధరలు స్వల్ప మార్పులకు లోనయ్యాయి. అక్షయ తృతీయ కారణంగా బంగారం షాపులు మహిళలతో కిటకిటలాడుతాయి. ఈ రోజు బంగారం కొనుగోలు చేస్తే మంచిదని నమ్ముతుంటారు. అందుకే ఎంతో కొంత బంగారం కొనుగోలు చేయాలని భావిస్తుంటారు. ఇక మన భారతీయ సాంప్రదాయంలో బంగారానికి ప్రత్యేక స్థానముంది. పసిడికి అత్యంత ప్రాధాన్యత ఇస్తుంటారు. మరి ఆదివారం దేశంలోని ప్రధాన నగరాల్లో బంగారం, వెండి ధరలు ఎలా ఉన్నాయో చూద్దాం.. హైదరాబాద్‌లో 24 క్యారెట్ల 10 గ్రాముల బంగారం ధర రూ. 1,55,780 ఉండగా, అదే 22 క్యారెట్ల 10 గ్రాముల ధర రూ.1,42,800 వద్ద కొనసాగుతోంది.



విజయవాడలో 24 క్యారెట్ల 10 గ్రాముల బంగారం ధర రూ. 1,55,780 ఉండగా, అదే 22 క్యారెట్ల 10 గ్రాముల ధర రూ.1,42,800 వద్ద కొనసాగుతోంది. ఢిల్లీలో 24 క్యారెట్ల 10 గ్రాముల బంగారం ధర రూ. 1,55,930 ఉండగా, అదే 22 క్యారెట్ల 10 గ్రాముల ధర రూ.1,42,950 వద్ద కొనసాగుతోంది. ముంబైలో 24 క్యారెట్ల 10 గ్రాముల బంగారం ధర రూ. 1,55,780 ఉండగా, అదే 22 క్యారెట్ల 10 గ్రాముల ధర రూ.1,42,800 వద్ద కొనసాగుతోంది. చెన్నైలో 24 క్యారెట్ల 10 గ్రాముల బంగారం ధర రూ. 1,56,660 ఉండగా, అదే 22 క్యారెట్ల 10 గ్రాముల ధర రూ.1,43,600 వద్ద ఉంది. బెంగళూరులో 24 క్యారెట్ల 10 గ్రాముల బంగారం ధర రూ. 1,55,780 ఉండగా, అదే 22 క్యారెట్ల 10 గ్రాముల ధర రూ.1,42,800 వద్ద కొనసాగుతోంది. ఇక వెండి ధరలు ప్రస్తుతం స్థిరంగా కొనసాగుతున్నాయి. హైదరాబాద్, చెన్నైలలో కిలో వెండి ధర రూ.2,80,000 వద్ద కొనసాగుతోంది. ఇతర నగరాల్లో రూ.2,75,000 వద్ద ట్రేడవుతోంది.

## స్కోడా కుషక్‌పై రూ.3 లక్షల రాయితీ

**న్యూఢిల్లీ,**


ప్రముఖ ఆటోమొబైల్ దిగ్గజం స్కోడా..అక్షయ తృతీయ సందర్భంగా ప్రత్యేకంగా కుషక్ మాడల్‌పై రూ.3 లక్షల వరకు రాయితీ ఇస్తున్నట్టు ప్రకటించింది. 1.0 లీటర్ల టీఎస్ఐ ఇంజిన్‌తో తయారైన ఈ మాడల్‌ను ఎనిమిది గేర్లు, నూతన టెక్నాలజీతో తీర్చిదిద్దింది. కంపెనీ వద్ద అమ్ముడుపోని వాహనాలను క్లియర్ చేయడంలో భాగంగా ఈ కుషక్‌పై రూ.3 లక్షల వరకు డిస్కౌంట్‌ను ఇస్తున్నది.ఈ ఆఫర్ ప్రస్తుత నెల వరకు మాత్రమే వర్తించనున్నదని పేర్కొంది. ఈ డిస్కౌంట్ మొత్తంలో రూ.2 లక్షల వరకు నగదు రూపంలో లభించనుండగా, ఎక్స్ఛేంజ్ బోనస్ కింద మరో రూ.50 వేలు, కార్పొరేట్ లేదా లాయల్టీ ప్రయోజనాల కింద రూ.50 వేల వరకు ఇస్తున్నది. ప్రస్తుతం కుషక్ మాడల్ రూ.10.61 లక్షలు మొదలుకొని రూ.18.43 లక్షల లోపు లభించనున్నది.




## హమ్మయ్యా కేకేఆర్‌కి ఫస్ట్ విక్టరీ..
## హై టెన్షన్‌గా సాగిన లో స్కోరింగ్ మ్యాచ్!

-ఆఖరి ఓవర్ వరకూ సాగిన మ్యాచ్
-మూడు బౌండరీలతో మ్యాచ్‌ని ముగించిన రింకూ
-ఈ సీజన్‌లో తొలి విజయాన్ని అందుకున్న కేకేఆర్

వరుసగా ఐదు మ్యాచ్‌లలో ఓడిన కోల్‌కతా నైట్ రైడర్స్ జట్టుకు మొత్తానికి ఫస్ట్ విక్టరీ దక్కింది. కోల్‌కతా నైట్ రైడర్స్ జట్టు ఈ సీజన్‌లో ఐదు మ్యాచ్‌లలో ఓడిపోగా, ఒక మ్యాచ్ మాత్రం వర్షం కారణంగా రద్దయింది. ఇప్పటి వరకు ఆడిన ఆరు మ్యాచ్‌లలోనూ గెలుపే లేకుండా ఉన్న కేకేఆర్‌కు హోం గ్రౌండ్ ఈడెన్ గార్డెన్స్‌లో మొట్టమొదటి విజయం లభించడం విశేషం. రాజస్థాన్ రాయల్స్‌తో జరిగిన ఏడో మ్యాచ్‌లో ఆఖరి వరకూ టెన్షన్ పెట్టి మొత్తానికి గెలిచేసింది.లో స్కోరింగ్ మ్యాచ్‌లో కోల్‌కతా నైట్ రైడర్స్ జట్టు ఫ్యాన్స్ మొత్తాన్ని హై టెన్షన్ పెట్టింది. ఓపెనర్లు ఇద్దరూ డకౌట్లు కావడం, మిడిలార్డర్ కుప్పకూలడంతో మళ్లీ మ్యాచ్ ఓడిపోతుందేమో అనిపించింది. కానీ రింకూ సింగ్ - అనుకుల్ రాయ్ కలిసి మ్యాచ్‌ని మలుపు తిప్పారు. దాంతో 19.4 ఓవర్లలో కేకేఆర్ విజయం సాధించింది. హాఫ్ సెంచరీతో రింకూ సింగ్ మ్యాచ్ విన్నర్‌గా నిలిచాడు.రాజస్థాన్ రాయల్స్ అందించిన 156 పరుగుల లక్ష్యంతో బరిలోకి దిగిన కోల్‌కతా నైట్



రైడర్స్ ఆరంభంలోనే వికెట్లు కోల్పోయింది. ఓపెనర్ టిమ్ సైఫర్ట్ తొలి బంతికే క్లీన్ బౌల్డ్ అయ్యాడు. మరో ఓపెనర్ అజింక్య రహానే రెండు బంతులు ఆడి సున్నా పరుగులకే అవుటయ్యాడు. దాంతో కేకేఆర్ కేవలం 5 పరుగులకే ఓపెనర్లు ఇద్దర్నీ కోల్పోయింది. ఈడెన్ గార్డెన్స్ పిచ్ బౌలింగ్‌కి సహకరించడంతో కేకేఆర్ బౌలింగ్‌లో రాణించినా బ్యాటింగ్‌లో విఫలమైంది.వరుస వికెట్లు కోల్పోయినా కామెరూన్ గ్రీన్ స్కోర్ బోర్డును పరుగులు పెట్టించాడు. 13 బంతుల్లోనే నాలుగు ఫోర్లు, ఒక సిక్సర్‌తో 27 పరుగులు చేసిన గ్రీన్ రవి బిష్ణోయ్ బౌలింగ్‌లో అవుటయ్యాడు. షాట్ ఆడేందుకు ముందుకు రావడంతో లెగ్ సైడ్ వైడ్ బాల్‌ని అందుకుని కీపర్ ధృవ్ జురేల్ స్టంప్ అవుట్ చేశాడు. దాంతో కేకేఆర్ పవర్ ప్లేలోనే మూడు వికెట్లు కోల్పోయింది. ఆ తర్వాత అంగ్‌క్రిష్ రఘువంశీ 19 బంతుల్లో కేవలం పది పరుగులు మాత్రమే చేసి రవీంద్ర జడేజా బౌలింగ్‌లో ఎల్‌బీడబ్ల్యూ అవడంతో కేకేఆర్ 52 పరుగులకే నాలుగు వికెట్లు కోల్పోయింది.రోవ్‌మన్ పావెల్ 20 బంతుల్లో రెండు ఫోర్లు, ఒక సిక్సర్‌తో 23, రమణదీప్ సింగ్ 13 బంతుల్లో ఒక ఫోర్‌తో 10 పరుగులు చేసి అవుటయ్యారు. దాంతో 85 పరుగులకే ఆరు వికెట్లు కోల్పోయి పీకల్లోతు కష్టాల్లో పడింది. ఆ సమయంలో రింకూ సింగ్ - అనుకుల్ రాయ్ కలిసి జట్టును విజయతీరాలకు చేర్చారు. ఈ ఇద్దరూ కలిసి మరో వికెట్ పడకుండా 37 బంతుల్లో 76 పరుగుల భాగస్వామ్యం నెలకొల్పారు. రింకూ సింగ్ 34 బంతుల్లో 5 ఫోర్లు, 2 సిక్సర్లతో 51 పరుగులు చేయగా, అనుకుల్ రాయ్ 16 బంతుల్లో 29 పరుగులు చేశాడు. దాంతో కేకేఆర్ 19.4 ఓవర్లలో విజయం సాధించింది.

# స్పోర్ట్స్

## చెన్నైకి మళ్లీ కష్టాలు.. ఐపీఎల్‌కు దూరమైన చిన్నోడు..!




పంతొమ్మిదో సీజన్‌లో అంచనాలను ఏమాత్రం అందుకోలేక తీవ్రంగా నిరాశపరుస్తున్న చెన్నై సూపర్ కింగ్స్ కు మరో బిగ్ షాక్. పవర్ ప్లేలో చెలరేగుతూ చెన్నైకి బ్యాటింగ్ అస్త్రంగా మారిన ఆయుశ్ మాత్రే గాయంతో టోర్నీకి దూరమయ్యేలా ఉన్నాడు. శనివారం సన్‌రైజర్స్ హైదరాబాద్‌తో మ్యాచ్‌లో ఇబ్బంది పడిన మాత్రే.. 30 పరుగులకే ఔటయ్యాడు. తొడ కండరాల నొప్పితో నడవలేకపోయిన ఈ చిచ్చరపిడుగును సహాయక బృందం డగౌట్‌కు తీసుకెళ్లారు. మాత్రే ఆరోగ్యంపై స్పందించిన బ్యాటింగ్ కోచ్ ఆందోళన వ్యక్తం చేశాడు.ఉప్పల్ స్టేడియంలో సన్‌రైజర్స్ నిర్దేశించిన 195 పరుగుల ఛేదనలో క్రీజులోకి వస్తూనే బౌండరీలతో చెలరేగాడు. హైదరాబాద్ పేసర్ ప్రఫుల్ హింగే ఓవర్లో ఐదు ఫోర్లతో చెలరేగాడీ హిట్టర్. అయితే.. రెండో పరుగు తీసే క్రమంలో అనూహ్యంగా ఎడమ కాలి కండరాలు పట్టేయడంతో మాత్రే ఇబ్బంది పడ్డాడు. ఫిజియో వచ్చి పరీక్షించినా అతడికి ఉపశమనం లభించలేదు. నితీశ్ ఓవర్లో క్లాసెన్ డైవింగ్ క్యాచ్‌తో ఔటైన మాత్రే.. నడవడానికి కష్టపడడంతో సహాయక సిబ్బంది చేయందించారు.డగౌట్‌లో మాత్రేను పరీక్షించిన బ్యాటింగ్ కోచ్ మైక్ హస్సీ గాయం తీవ్రతపై స్పందించాడు. ఐపీఎల్‌కు మాత్రే దూరమయ్యేలా ఉన్నాడని, కొత్త బ్యాటర్‌ను తీసుకుంటామని అతడు తెలిపాడు. 'కండరాల చీలిక వచ్చి ఉండవచ్చు.. ఆ గాయం తీవ్రత ఎంతలా ఉందనేది తెలియదు. ఒకట్రెండు రోజుల్లో మాత్రేకు స్కానింగ్ పరీక్ష చేయిస్తాం. ఒకవేళ గాయం తీవ్రత పెద్దదైతే అతడు టోర్నీకి దూరమవ్వడం ఖాయం.మాత్రే అందుబాటులో లేకపోవడం నిజంగా మాకు చెడు వార్త. అతడు చాలా మంచిగా ఆడుతున్నాడు. ఇప్పుడు అతడు గాయపడినందున మరొకరికి అవకాశం ఇవ్వక తప్పదు. మూడో స్థానంలో ఆడేందుకు కొందరు ఆటగాళ్లు ఉన్నారు. అయితే.. ఎవరికి చోటు దక్కుతుంది అనేది ఆసక్తిగా ఉంది' అని హస్సీ వెల్లడించాడు. మాత్రే గాయపడడంతో అతడి స్థానంలో ఉర్విల్ పటేల్ మూడో స్థానంలో ఆడే అవకాశముంది. పంతొమ్మిదో సీజన్‌లో రెండే విజయాలతో ప్లే ఆఫ్స్ రేసులో వెనకబడిన చెన్నై ఏప్రిల్ 23న ముంబై ఇండియన్స్‌ను ఢీ కొట్టనుంది.

## టీ20ల్లో సంచలనం..

వైభవ్ వికెట్‌తో చరిత్ర సృష్టించిన మిస్టరీ స్పిన్నర్..!

పొట్టి క్రికెట్‌లో భారత ఆటగాడు వరుణ్ చక్రవర్తి సంచలనం సృష్టించాడు. మిస్టరీ స్పిన్నర్‌గా పేరొందిన వరుణ్ రెండొందల వికెట్ల క్లబ్‌లో చేరాడు. రాజస్థాన్ రాయల్స్ ఓపెనర్ వైభవ్ సూర్యవంశీ ని ఔట్ చేయడం ద్వారా వరుణ్ ఈ ఫీట్ సాధించాడు. పొట్టి ఫార్మాట్‌లో అత్యంత వేగంగా 200ల వికెట్లు తీసిన భారత స్పిన్నర్‌గా అవతరించాడు. మొత్తంగా.. ఐదో బౌలర్‌గా ఘనత సొంతం చేసుకున్నాడీ లెగ్ స్పిన్నర్ ఐపీఎల్ సంచలనంగా భారత జట్టులోకి వచ్చిన వరుణ్ చక్రవర్తి టీ20ల్లో రెండొందల వికెట్లు తీశాడు. పంతొమ్మిదో సీజన్ ఐపీఎల్‌తో మళ్లీ ఫామ్ అందుకున్న ఈ లెగ్ స్పిన్నర్ కుల్దీప్ యాదవ్ రికార్డును బ్రేక్ చేశాడు. చైనామన్ బౌలర్ కుల్దీప్ 160 ఇన్నింగ్స్‌ల్లో 200 వికెట్లు తీయగా వరుణ్ కేవలం 155 ఇన్నింగ్స్‌ల్లోనే ఈ క్లబ్‌లో చేరాడు.



**అగ్రస్థానంలో అర్ష్‌దీప్**

భారత బౌలర్లలో అందరికంటే తక్కువగా151 ఇన్నింగ్స్‌ల్లో రెండొందల వికెట్లతో అర్ష్‌దీప్ సింగ్ అగ్రస్థానంలో కొనసాగుతున్నాడు. జయదేవ్ ఉనాద్కాట్(162 ఇన్నింగ్స్‌లు), షమీ(165 ఇన్నింగ్స్‌లు)లు నాలుగు, ఐదు స్థానాలు దక్కించుకున్నారు. అంతర్జాతీయంగా చూస్తే.. డ్వేన్ బ్రావో(వెస్టిండీస్), సునీల్ నరైన్(వెస్టిండీస్).. భారత బౌలర్లు భువనేశ్వర్ కుమార్, అమిత్ మిశ్రా, అశ్విన్, హార్దిక్ పాండ్యాలు సైతం రెండొందల వికెట్ల వీరుల జాబితాలో ఉన్నారు.








# ధర్మ రక్షణ కోసం పరశురాముడి ఆగమనం..

## మహావతార్ పరశురామ్' మోషన్ పోస్టర్ రిలీజ్

భారతీయ చలనచిత్ర రంగంలో యానిమేటెడ్ చిత్రాల సత్తాను చాటిన 'మహావతార్ నరసింహ' అఖండ విజయం తర్వాత, 'మహావతార్ సినిమాటిక్ యూనివర్స్' నుంచి రెండో అడుగు పడింది. హోంబలే ఫిల్మ్స్ మరియు క్లీమ్ ప్రొడక్షన్ సంయుక్తంగా నిర్మిస్తున్న అత్యంత ప్రతిష్టాత్మక చిత్రం "మహావతార్ పరశురామ్" మోషన్ పోస్టర్‌ను నేడు పరశురామ జయంతి సందర్భంగా చిత్ర బృందం విడుదల చేసింది.కేవలం 40 కోట్ల బడ్జెట్‌తో రూపొంది, బాక్సాఫీస్ వద్ద 300 కోట్లకు పైగా వసూళ్లతో రికార్డు సృష్టించిన 'మహావతార్ నరసింహ' చిత్రానికి కొనసాగింపుగా వస్తున్న ఈ సినిమాపై భారీ అంచనాలు నెలకొన్నాయి. దర్శకుడు అశ్విన్ కుమార్ విష్ణుమూర్తి దశావతారాల ఆధారంగా మొత్తం ఏడు చిత్రాలను ఈ యూనివర్స్‌లో భాగంగా రూపొందిస్తుండగా, రెండో చిత్రంగా పరశురాముడి కథను ఎంచుకున్నారు. తాజాగా విడుదలైన పోస్టర్‌లో యుద్ధ భూమిలో రక్తసిక్తమైన గొడ్డలిని ధరించి, రౌద్ర రూపంలో ఉన్న పరశురాముడిని చూపిస్తూ "ధర్మం పతనమైనప్పుడు పరశురాముడు ఉద్భవిస్తాడు.. ఆయన పాలకుడు కాదు, అధర్మాన్ని అంతమొందించే శక్తి" అని పేర్కొనడం విశేషం. సామ్ సి.ఎస్ సంగీతాన్ని అందిస్తున్న ఈ చిత్రం అత్యాధునిక 3ఀ యానిమేషన్ సాంకేతికతతో సిద్ధమవుతోంది. విజయ్ కిరగందూర్ నిర్మాణంలో రూపుదిద్దుకుంటున్న ఈ భారీ చిత్రం తెలుగు, కన్నడ, హిందీ, తమిళం మరియు మలయాళ భాషల్లో 2027 డిసెంబర్‌లో ప్రపంచవ్యాప్తంగా థియేటర్లలో విడుదల కానుంది.

# నాని 'జెర్సీ' మ్యాజిక్‌కు ఏడేళ్లు.. సోషల్ మీడియాలో ట్రెండింగ్!




న్యాచురల్ స్టార్ నాని నటించిన క్లాసిక్ చిత్రం 'జెర్సీ' విడుదలై నేటికి సరిగ్గా ఏడేళ్లు పూర్తయింది. ఈ సందర్భంగా చిత్ర బృందం సోషల్ మీడియా వేదికగా ప్రత్యేక పోస్ట్‌లను షేర్ చేస్తూ అప్పటి జ్ఞాపకాలను గుర్తుచేసుకుంటుంది. యువ దర్శకుడు గౌతమ్ తిన్ననూరి దర్శకత్వంలో తెరకెక్కిన ఈ చిత్రం, ఒక విఫలమైన క్రికెటర్ తన కొడుకు కోసం తిరిగి బ్యాట్ పట్టి ఎలా విజేతగా నిలిచాడనే భావోద్వేగభరితమైన కథతో వచ్చి ప్రేక్షకులను కన్నీరు పెట్టించింది. అర్జున్ పాత్రలో నాని నటన కెరీర్ బెస్ట్ అనిపించగా, అనిరుధ్ అందించిన సంగీతం సినిమాను మరో స్థాయికి తీసుకెళ్లింది. ఏడేళ్లు గడిచినా 'అర్జున్' పాత్ర ఇప్పటికీ లక్షలాది మందికి స్ఫూర్తినిస్తూనే ఉంది. సితార ఎంటర్టైన్మెంట్స్ నిర్మించిన ఈ చిత్రం జాతీయ అవార్డులను కూడా గెలుచుకోవడం విశేషం.

# అనన్య కూడా మొదలెట్టిందిగా..! ఎక్స్‌క్లూజివ్ కంటెంట్..

## ఎంతమంది సబ్‌స్క్రిప్షన్ తీసుకున్నారంటే



ఇన్ స్టా గ్రామ్ లో సబ్‌స్క్రిప్షన్.. ఇప్పుడు ఎక్కడ చూసిన ఇదే గోల. సోషల్ మీడియా మొత్తం ఇదే రచ్చ జరుగుతుంది. అయితే సోషల్ మీడియా ద్వారా సెలబ్రెటీలు అభిమానులకు మరింత దగ్గరవుతున్నారు. చాల మంది ముద్దుగుమ్మలు సినిమాలతో కంటే సోషల్ మీడియాలోనే చాలా యాక్టివ్ గా ఉంటారు. సినిమా అప్డేట్స్ తో పాటు వ్యక్తిగత విషయాలను కూడా పంచుకుంటుంటారు. చాలా మంది అందాల తారలు తమ గ్లామర్ తో నెట్టింట తెగ సందడి చేస్తున్నారు. ఇదిలా ఉంటే ఇప్పుడు సోషల్ మీడియాలో ముఖ్యంగా ఇన్ స్టా గ్రామ్ లో సబ్‌స్క్రిప్షన్ గోల ఎక్కువైంది. సబ్‌స్క్రిప్షన్ తీసుకుంటే ఎక్స్ క్లూజివ్ కంటెంట్ ఉంటుంది అంటూ కొంతమంది ముద్దుగుమ్మలు సోషల్ మీడియాలో హల్ చల్ చేస్తున్నారు. హాట్ బ్యూటీ విష్ణు ప్రియా ఇప్పటికే ఇన్ స్టా గ్రామ్ లో సబ్‌స్క్రిప్షన్ మొదలుపెట్టింది.సోషల్ మీడియాలో హాట్ హాట్ ఫొటోలతో వీడియోలతో రచ్చ చేసే విష్ణు ప్రియా ఇప్పుడు ఇన్ స్టా గ్రామ్ లో సబ్‌స్క్రిప్షన్ మొదలు పెట్టి ఎక్స్‌క్లూజివ్ కంటెంట్ అందిస్తున్నారు. రూ. 390 కడితే ఎక్స్‌క్లూజివ్ కంటెంట్ అందిస్తాం అంటూ నెటిజన్స్ ను ఆకట్టుకుంటున్నారు. ఇక ఇప్పుడు విష్ణు ప్రియా బాటలోనే నటి అనన్య నాగళ్ల కూడా మొదలు పెట్టింది. ఎక్స్‌క్లూజివ్ కంటెంట్ కోసం సబ్‌స్క్రిప్షన్ తీసుకోవాలంటూ ఆఫర్ ఇచ్చింది.ఇన్ స్టా సబ్‌స్క్రిప్షన్ మొదలుపెట్టింది అనన్య నాగళ్ల.. తన ఎక్స్‌క్లూజివ్ కంటెంట్ కోసం నెలకు రూ.390 సబ్‌స్క్రిప్షన్ ప్లాన్‌ను అందుబాటులోకి తీసుకొచ్చింది. సాధారణ ఫాలోవర్లకు కనిపించని గ్లామరస్ ఫొటో షూట్స్ ను సబ్‌స్క్రిప్షన్ అందిస్తుంటారు కొందరు. ఇక ఇప్పుడు అనన్య కూడా ఇలా సబ్‌స్క్రిప్షన్ పెట్టడంతో ఆమె అభిమానులు షాక్ అవుతున్నారు. ఆమె సబ్‌స్క్రిప్షన్ లో ఏం కంటెంట్ ఇస్తుందా అని అందరూ మాట్లాడుకుంటున్నారు. ఇక ఇప్పటికే 700 మంది సబ్‌స్క్రైబ్ చేసుకోవడం గమనార్హం.

# 'మైసా' కోసం కసరత్తులు



పుష్ప' ఫ్రాంఛైజీ, 'యానిమల్' 'ఛావా' చిత్రాలతో జాతీయ స్థాయిలో పేరుప్రఖ్యాతుల్ని సంపాదించుకుంది అగ్ర నాయిక రష్మిక మందన్న. తాజాగా ఆమె 'మైసా' చిత్రంతో కెరీర్‌లోనే ఓ ఛాలెంజింగ్ రోల్‌ని పోషిస్తున్నది. ఈ యాక్షన్ థ్రిల్లర్‌కు రవీంద్ర పుల్లె దర్శకత్వం వహిస్తున్నారు. ఇందులో గిరిజన తెగకు చెందిన గోండ్ మహిళగా కనిపించనుంది రష్మిక మందన్న. ఇప్పటికే విడుదల చేసిన ప్రచార చిత్రాలు సినిమాపై అంచనాల్ని పెంచాయి. ఈ సినిమాలోని యాక్షన్ ఘట్టాల కోసం రష్మిక మందన్న ప్రతిరోజూ 8 గంటల కఠోర శిక్షణ తీసుకుంటున్నది. అంతర్జాతీయ యాక్షన్ డైరెక్టర్ ఆండిలాంగ్ పర్యవేక్షణలో బ్యాంకాక్‌లో ఈ ట్రెయినింగ్ జరుగుతున్నది.మైసా' కథ విన్న తర్వాత పాత్ర కోసం తాను శారీరకంగా, మానసికంగా మరింత దృఢంగా కనిపించాలని రష్మిక నిర్ణయించుకుందని, యాక్షన్ ఘట్టాలన్నీ సహజంగా కనిపించాలనే లక్ష్యంతో బ్యాంకాక్‌లో స్టంట్స్, కంబాట్ ట్రెయినింగ్ తీసుకుంటున్నదని మేకర్స్ తెలిపారు. శనివారం ఇందుకు సంబంధించిన పోస్టర్స్‌ను విడుదల చేశారు. త్వరలో కేరళలో 16రోజుల పాటు జరిగే కీలక యాక్షన్ షెడ్యూల్ కోసం రష్మిక మందన్న ఈ శిక్షణ తీసుకుంటున్నది. ఈ చిత్రానికి సంగీతం: జేక్స్ బిజోయ్, నిర్మాతలు: అన్‌ఫార్ములా ఫిల్మ్స్, రచన-దర్శకత్వం: రవీంద్ర పుల్లె.

# జైలర్-2' ఓటీటీ డీల్ 160కోట్లు?



సూపర్‌స్టార్ రజనీకాంత్ ప్రస్తుతం 'జైలర్-2' షూటింగ్‌లో బిజీగా ఉన్నారు. నెల్సన్ దిలీప్‌కుమార్ దర్శకత్వం వహిస్తున్న ఈ చిత్రాన్ని జూన్‌లో రిలీజ్ చేసేందుకు సన్నాహాలు చేస్తున్నారు. 'జైలర్' బాక్సాఫీస్ బ్లాక్‌బస్టర్‌గా నిలవడంతో ఈ సీక్వెల్‌పై మరింతగా అంచనాలు ఏర్పడ్డాయి. తాజా సమాచారం ప్రకారం ఈ సినిమా ఓటీటీ హక్కులను అమెజాన్ ప్రైమ్ వీడియో సంస్థ 160కోట్లకు కొనుగోలు చేసిందని తెలిసింది. ఇది ఇప్పటివరకు తమిళ సినిమా ఓటీటీ హక్కుల విషయంలో రికార్డని, రజనీకాంత్ సినిమాల్లో కూడా అత్యధికమని చెన్నై సినీ వర్గాలంటున్నాయి.చిత్ర నిర్మాణ సంస్థ సన్‌పిక్చర్స్‌తో ఇటీవలే అమెజాన్ ప్రైమ్ ఈ ఒప్పందాన్ని ఖరారు చేసుకుందని సమాచారం. 'జైలర్' తొలిభాగం దాదాపు 600కోట్లు వసూలు చేసింది. ఈ నేపథ్యంలో సీక్వెల్ బాక్సాఫీస్ పర్‌ఫార్మెన్స్‌పై ట్రేడ్ వర్గాలు నమ్మకంగా ఉన్నాయి. ఈ క్రేజ్ కారణంగానే అమెజాన్ ప్రైమ్ భారీ మొత్తానికి డిజిటల్ హక్కుల్ని కొనుగోలు చేసిందని అంటున్నారు. ఎస్‌జే సూర్య, రమ్యకృష్ణ, యోగిబాబు తదితరులు ప్రధాన పాత్రల్ని పోషిస్తున్న ఈ చిత్రంలో మోహన్‌లాల్, శివరాజ్‌కుమార్, విజయ్ సేతుపతి అతిథి పాత్రల్లో కనిపించనున్నారు.

Edited,Printed,Published & Owned by Mr.Nakka Raju, RNI No : TGTEL/26/A0738, Printed at NEWS 24HRS MEDIA SERVICES,Suryapet,- 508213 Telangana.
Published at 1-113 Prabhat Nagar,Chaitanyapuri,Rangareddy,Telangana - 500060.Telangana State. EDITOR : Mr.NAKKA RAJU, Cell 9160600610 | netibharath.daily@gmail.com